



రాజకీయ లబ్ధి కోసమే

- వైఎస్ మరణంపై వైసీపీ అసంబద్ధ ఆరోపణలు
- ఎన్నికలొచ్చినప్పుడల్లా అదే వరస...
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ధ్వజం

- వివరాలు మెయిన్ 12లో

గ్రేటర్ బడ్జెట్ రూ.5,457.23 కోట్లు

గత ఏడాది కంటే రూ.1,393.74 కోట్లు అధికం

ఇంజనీరింగ్ విభాగానికి 25.04 శాతం కేటాయింపు



- ప్రాజెక్టులకు 19.19% కేటాయింపు
- ప్రజారోగ్యానికి 9.64%
- రూ.4,949.89 కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనా
- విపక్షాల అభ్యంతరాల నడుమ బడ్జెట్ ముసాయిదాకు ఆమోదం తెలుపుతున్నట్టు మేయర్ ప్రకటన



మేయర్ పోడియం వద్ద నిరసన తెలుపుతున్న విపక్ష కార్పొరేటర్లు

విశాఖపట్నం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): **2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.5,457.23 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌ను గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పాలకవర్గం ఆమోదించింది. బడ్జెట్‌పై చర్చించేందుకు మంగళవారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేకంగా సమావేశమైంది. అయితే విపక్షాలు పలు అభ్యంతరాలు వ్యక్తంచేసినా మేయర్ పట్టించుకోకుండా బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్టు ప్రకటించి, పోడియం దిగి వెళ్లిపోయారు.**

తొలుత సమావేశం ప్రారంభమైన తర్వాత బడ్జెట్ ముసాయిదాను మేయర్ గొలగాని హరివెంకటకుమారి చదువుతుండగా టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం, బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆమె పోడియాన్ని చుట్టుముట్టారు. కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై ముందుగా చర్చించాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేయర్ స్పందిస్తూ ఇది బడ్జెట్ సమావేశం కాబట్టి, ఇతర అంశాలపై చర్చించకూడదని, సమావేశం ముగిసిన తర్వాత ఫ్లోర్‌లీడర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని చెప్పడంతో అందరూ తమ స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు. అనంతరం బడ్జెట్‌లో ప్రతిపాదనలను చదివి వినిపించారు. 2023-24 బడ్జెట్‌తో పోల్చితే కొత్త బడ్జెట్ రూ.1,393.74 కోట్లు (34 శాతం) అధికం ... మిగతా 6వ పేజీలో

అంచనా బడ్జెట్ వివరాలు

అంశం	కేటాయింపులు (కోట్లలో)
సాధారణ పరిపాలన	రూ.176.09 (3.23%)
ఇంజనీరింగ్	రూ.1,366.36 (25.04%)
ప్రాజెక్ట్స్	రూ.1,054.45(19.32%)
టౌన్‌ప్లానింగ్	రూ.63.41(1.16%)
యూసీడీ	రూ.25.74(0.47%)
విద్యా విభాగం	రూ.5.49(0.10%)
ప్రజారోగ్యం	రూ.526.11(9.64%)
నీటి సరఫరా	రూ.359.99(6.60%)
అమృత్	రూ.504 (9.24%)
ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు	రూ.191.05 (3.5%)

న్యాయవాదుల పోరుబాట

'భూ యాజమాన్య హక్కు' చట్టంతో హక్కుదారులకు అన్యాయం

- దేశంలో ఒక్క ఏపీలోనే అమలు
- ఇది న్యాయవ్యవస్థపై దాడి...
- జీఓ 512 రద్దు చేయాల్సిందే
- నేడు కలెక్టరేట్ వరకూ ర్యాలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్టీరింగ్ కమిటీ కన్వీనర్ సత్యనారాయణ

విశాఖపట్నం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): **దేశంలో ఎక్కడా లేని భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడాన్ని న్యాయవాదులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.**

జీఓ నంబరు 512 ద్వారా అక్టోబరు 31వ తేదీన ఈ చట్టం అమలులోకి వచ్చింది. దీని ప్రకారం ఎవరికి ఏ స్థిరాస్తి ఉన్నా కొత్తగా ఏర్పాటుచేసే 'టైటిల్ రిజిస్ట్రార్' వద్ద నమోదు చేసుకోవాలి. అక్కడ నమోదు కాకపోతే దశాబ్దాల నుంచి ఉన్న హక్కులన్నీ పోతాయి. ఒకవేళ దానిని ఎవరైనా క్లెయిమ్ చేసుకుంటే అది వారికే దక్కుతుంది. ఇలాంటి సమస్యలపై సివిల్ కోర్టులను ఆశ్రయించడానికి వీల్లేదు. నేరుగా హైకోర్టుకు మాత్రమే వెళ్లాలి. ఇలాంటి వివాదాలు ఏమైనా ఉంటే ప్రభుత్వం ఏర్పాటుచేసే 'టైటిల్ అథారిటీ' వద్ద అప్పీల్ చేసుకోవాలి. అక్కడ ఉండేది న్యాయ శాస్త్రం చదివినవారు కాదు. చట్టాలు, హక్కులపై అధ్యయనం చేసిన వారూ కాదు. జాయింట్ కలెక్టర్ స్థాయి కలిగినవారు, రిటైర్డ్ ఐఏఎస్‌లు. వీరు ప్రభుత్వం తరపున పనిచేస్తారు. అంటే ప్రభుత్వం, అధికారం చెలాయించే ప్రజా ప్రతినిధులు చేసిన సూచనల మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. దీనివల్ల నిజమైన హక్కుదారులకు న్యాయం జరగదనేది న్యాయవాదుల వాదన.

పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్లకు భారీగా రుణాలు ఇవ్వడానికి వారి వద్ద సరైన భూ యాజమాన్య హక్కు పత్రాలు ఉండడం లేదని, చట్టాల్లో మార్పులు తెచ్చి, వారికి భూమిపై హక్కులు కల్పిస్తే, వారు కోరినంత రుణం ఇస్తామని ప్రపంచ బ్యాంకు చెప్పడంతో ఈ చట్టాన్ని దేశంలో అమలు చేయడానికి కేంద్రం నిర్ణయించిందని న్యాయవాదులు చెబుతున్నారు. అన్ని రాష్ట్రాలు ఈ చట్టం అమలు చేయాలని కేంద్రం ఆదేశిస్తే...ఒక్క ఆంధ్రప్రదేశ్ తప్ప ఏ రాష్ట్రమూ ముందుకు రాలేదని వారు ఆరోపిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన భూములన్నీ కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ఈ చట్టం ఉపకరిస్తుందని విమర్శిస్తున్నారు. అటువంటి వారంతా న్యాయస్థానాలకు వెళితే కార్పొరేట్లకు హక్కులు దక్కవని, అందుకే మధ్యలో న్యాయ వ్యవస్థతో సంబంధం లేకుండా ప్రభుత్వ అధికారులను నియమిస్తున్నారని అంటున్నారు. ఇది న్యాయ వ్యవస్థపై దాడిగా తాము భావిస్తున్నామని, అందుకే ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కోర్టు విధులు బహిష్కరిస్తూ 22 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నామని చెబుతున్నారు. తక్షణమే ఈ జీఓను రద్దు చేసి, చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని విశాఖపట్నం ... మిగతా 6వ పేజీలో

గత చట్టాలన్నీ గాలికి.. ప్రజలకు అన్యాయం

- సత్యనారాయణ, కన్వీనర్, స్టీరింగ్ కమిటీ

స్థిరాస్తులకు సంబంధించి ప్రస్తుతం అనేక చట్టాలు అమలులో ఉన్నాయి. ఈ కొత్త చట్టంతో అవన్నీ గాలికి కొట్టుకుపోయినట్టే. దీనివల్ల సాధారణ ప్రజలు, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంది. వారు దీనిపై పోరాటం చేయలేరు. ఇది న్యాయవాదుల సమస్య కాదు. ప్రజలది. అందుకే ఈ పోరాటం.

విశాఖ స్టేషన్‌పై వివక్ష

- పలు రైళ్లు దువ్వాడ మీదుగా రాకపోకలు
- ముఖ్యమైన స్టేషన్‌ను పక్కనపెట్టడంపై ప్రయాణికుల అసంతృప్తి



విశాఖపట్నం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలో ఎంతో ప్రత్యేకమైనదిగా గుర్తింపుపొందిన విశాఖపట్నం రైల్వేస్టేషన్ వివక్షకు గురవుతున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారు 14 రైళ్లు విశాఖ స్టేషన్‌కు రాకుండా దువ్వాడ మీదుగా వెళ్లిపోతుండడాన్ని ప్రయాణికుల సంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. వీటిలో అత్యధికం ప్రత్యేక రైళ్లు కావడం గమనార్హం. బరంపురం నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు వెళ్లే పలు రైళ్లు విశాఖ స్టేషన్‌కు రావడం లేదు. దువ్వాడ మీదుగా ప్రయాణిస్తున్నాయి. అయితే ఈ రైళ్లను సిబ్బంది మార్పు (క్రూ చేంజ్) కోసం విశాఖకు ఎనిమిది కిలోమీటర్ల దూరానున్న నార్త్ సింహాచలం స్టేషన్‌లో ఆపుతున్నారు. అప్పటివరకు విధుల్లో ఉన్న సిబ్బంది అక్కడ దిగిపోయి మరో బృందం విధులు చేపడుతుంది. ఆ తరువాత ఇంకో 11 కిలోమీటర్ల ప్రయాణం చేసి ఆ రైళ్లు దువ్వాడలో ఆగుతున్నాయి. అటు నుంచి వచ్చేటప్పుడు దువ్వాడ, స్టాఫ్ మార్పు కోసం క్రూ నార్త్ సింహాచలం, ఆ తరువాత విజయనగరంలో ఆగుతున్నాయి.

నార్త్ సింహాచలంలో వసతుల లేమి

నార్త్ సింహాచలం స్టేషన్‌లో ప్లాట్ ఫారం లేదు. కేవలం సిబ్బంది మారడానికి మాత్రమే రైళ్లను అక్కడ ఆపుతారు. అయితే ఆయా రైళ్లలో ప్రయాణించే విశాఖవాసులు విశాఖలో హాల్ట్ లేదు కాబట్టి నార్త్ సింహాచలంలో ఆగగానే అక్కడ దిగిపోతున్నారు. ఈ రైళ్లలో అత్యధికం రాత్రి సమయాల్లో అక్కడకు చేరతాయి. నార్త్ సింహాచలం స్టేషన్ పరిసరాల్లో వీధిదీపాలు వెలగకపోవడం, రహదారులు సరిగ్గా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది ... మిగతా 6వ పేజీలో

చెత్త ఐడియా



దసపల్లా హిల్స్ ప్రాంతంలో మంగళవారం ఉదయం చెత్తకు నిప్పుపెట్టడంతో వ్యాపించిన పొగ

అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమ్మె కారణంగా నగరంలో ఎక్కడికక్కడ చెత్త పోగైపోయింది. దీంతో అధికారులు తాత్కాలిక సిబ్బందిని నియమించుకుని వీధుల్లో పోగైన చెత్తను కొంత మేర వాహనాల ద్వారా సమీపంలోని ఖాళీస్థలాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి కాపులుప్పాడలోని డంపింగ్‌యార్డుకు తరలించాల్సి ఉన్నప్పటికీ, సిబ్బంది అలా చేయడం లేదు. చెత్తకు నిప్పు పెడుతున్నారు. దీంతో చుట్టుపక్కల నివాసితులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. - వార్త I పేజీలో

జైల్ భరో ఉద్రిక్తం



ఎల్ఐసీ భవనం వద్ద నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళుతున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ కార్యకర్తలు

అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికులపై నిర్బంధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జైల్ భరో ఉద్రిక్తంగా మారింది. నేతలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. - వివరాలు 6లో

నాడు-నేడుకు గ్రహణం

- మూడు నెలల నుంచి నిలిచిన నిధులు
- సగంలో ఆగిన పనులు
- పూర్తిచేసిన పనులకూ అందని బిల్లులు



చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణం

విశాఖపట్నం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): **'నాడు-నేడు' పథకంతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని వైసీపీ పాలకులు గొప్పలు చెప్పుకుంటుంటారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయి. నాడు-నేడు రెండో దశలో చేపట్టిన పనులకు గడచిన మూడు నెలల నుంచి బిల్లులు నిలిచిపోయాయి. దీంతో పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి.**

రెండో దశలో జిల్లాలో రూ.115 కోట్లతో 309 ప్రాథమిక, యూపీ, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులు అంటే అదనపు గదులు, మరుగుదొడ్లు, వంటశాలల నిర్మాణం, ఫర్నీచర్ ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. ఇవి 2021 జూన్‌లో ప్రారంభించి 2022 జూన్ నాటికి పూర్తిచేయాలనుకున్నారు. అయితే కరోనా కారణంగా 2021 సెప్టెంబరు తరువాత నిధులు మంజూరుచేశారు. ఇనుము, సిమెంట్, ఇసుక, తదితరాల రూపేణా రూ.38 కోట్ల విలువైన మెటీరియల్ సరఫరా చేశారు. జిల్లాలో 11 మండలాలకుగాను చినగదిలి మండలానికి సిమెంట్ సరఫరా కాకపోవడంతో కలెక్టర్ అనుమతితో స్థానికంగా సిమెంట్ కొనుగోలు చేశారు. ఇక పలు విడతలుగా రూ.41.19 కోట్లు విడుదల చేశారు. నిధులు సరిపోయినచోట అదనపు ... మిగతా 6వ పేజీలో

మరణంలోనూ వీడని బంధం



దొరబాబు, వీరవేణి (ఫైల్ ఫొటో)

- రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి
- ఎలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద ఘటన
- సొంతూరు కాకినాడ జిల్లా కిర్లంపూడి
- కొంతకాలం నుంచి విశాఖలో నివాసం
- వ్యక్తిగత పనులపై కారులో సొంతూరు వెళ్లిన భార్యాభర్తలు
- విశాఖ వస్తుండగా ప్రమాదం

- వార్త I పేజీలో

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,
9985411639
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.
9985411029

sf | సుందరం హోమ్
నమోదిత కార్యాలయం: నం.21, పటులాస్ రోడ్, చెన్నై-600002
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నం.46, వైట్స్ రోడ్, చెన్నై-600014
శాఖ కార్యాలయం: నం.181, ఫ్లాట్ నం.4,1వ అంతస్తు, రెడ్నామ్ మనోర్, (డైమాండ్ పార్క్ సమీపాన) ద్వారకానగర్, విశాఖపట్నం-530016
ఫోన్ : 0891-257 5522/257 5533

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) మరియు అనుబంధం-IV తో చదువబడుసెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **30.10.2023**న పత్రికా ప్రకటన తేది నుండి **60** రోజుల్లోగా ప్రకటనలో తెలిపిన మొత్తం లోన్ అకౌంట్ నంబర్ **VIZ20220168** క్రింద చెల్లించాల్సినవి, బకాయి మొత్తం **రూ.38,33,046/-** (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల నలభై ఆరు మాత్రమే) మరియు **03.10.2023** నుండి సంవత్సరానికి **24%** చొప్పున +వడ్డీ+ భవిష్యత్ వడ్డీ + చట్టబద్ధమైన ఖర్చులు+ న్యాయపరమైన ఖర్చులు+ అనుషంగిక ఖర్చులను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత: శ్రీ.శివశంకర వరప్రసాద్ తుమ్మల, సహ-రుణగ్రహీత శ్రీమతి లక్ష్మి కల్పన తుమ్మల లను కోరుతూ సెక్షన్ 13(2) క్రింద **03.10.2023** తేది గల డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.

సదరు మొత్తాన్ని పూర్తిగాతిరిగి చెల్లించుటలో రుణగ్రహీత, సహ-రుణగ్రహీత విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని అధీకృత అధికారి **04.01.2024**న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా ముఖ్యంగా రుణగ్రహీత, సహ - రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు కోరబడుతున్నారు. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా **04.01.2024 నాటికి రూ. 39,78,935/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల ముప్పై ఐదు మాత్రమే)** మరియు సాలినా 24% చొప్పున దానిపై వడ్డీ+ చట్టబద్ధమైన ఖర్చులు+ న్యాయపరమైన ఖర్చులు+ అనుషంగిక ఖర్చులు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించుటకు లోబడి యుంటాయి.

ఆస్తి షెడ్యూలు : షెడ్యూల్-ఎ: విశాఖపట్నం మహానగర పాలక సంస్థ ఏరియా పరిధులలోగాజువాక మండలం మరియు సబ్ రిజిస్ట్రీ, తుంగలం గ్రామం యొక్క సర్వే నం.13/2బి, 9/1బి,9/2బి, 9/3బి, 9/4బి మరియు 9/5బి ద్వారా కవర్ చేయబడిన 20.488 చ.గజాల పేర్కొన్న షెడ్యూల్ ప్రాజెక్ట్ స్థలం మొత్తంలో 46.78 చ.గజాలు లేదా 39.11 చ.మీటర్లకు సమానమైన స్థలం యొక్క అవిభాజ్యవాట మరియు అవిభాజిత ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: సర్వే నం.9/1బి,9/2బి, 9/3బి, 9/4బి మరియు 9/5బిలో స్థలం, దక్షిణం: సర్వే నం. 9/5బిలోని స్థలం, పశ్చిమం: 40 అ.వెడల్పు రోడ్, ఉత్తరం: ప్రతిపాదిత 40 అ.వెడల్పు రోడ్. **షెడ్యూల్-బి:** గ్రీన్ సిటీ హోమ్స్‌గా పిలువబడే నివాసిత అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ లోని బ్లాక్ నం.సి1(భవనం)లోని 4వ అంతస్తుపై 19.03 చ.మీ.ల యొక్క కామన్ ఏరియా, 5.253 చ.మీ.ల యొక్క బయటి గోడ ఏరియా, 8.872 చ.మీ.ల యొక్క బాల్కానీలు / యుటిలిటీ ఏరియా, 69.795 చ.మీ.ల యొక్క కార్పెట్ ఏరియా కలిగిన 111.404 చ.మీ.లు లేదా 1199.15 చ.అ. (8.454 చ.మీ. కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) మొత్తం బిల్టప్ ఏరియాతో ఫ్లాట్ నం.సి1-501తో పాటు. సరిహద్దులు : తూర్పు : కారిడార్, దక్షిణం : ఖాళీ, పశ్చిమం : ఖాళీ, ఉత్తరం : లిఫ్ట్ & ఖాళీ. **షెడ్యూల్-సి:** గ్రీన్‌సిటీ హోమ్స్, బ్లాక్ సి1 యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లోని 8.454 చ.మీ.లు (సుమారు). ఏరియా కలిగిన కార్ పార్కింగ్ నం.501. సరిహద్దులు : తూర్పు : ఖాళీ, దక్షిణం : కార్ పార్కింగ్ నం.301, పశ్చిమం : డ్రైవ్ మార్గం, ఉత్తరం : కార్ పార్కింగ్ నం.401. టైటిల్ డీడ్ నం.6148/2021, ఎస్ఆర్ఓ. గాజువాకలో పూర్తిగా మరియు స్పష్టంగా వివరించబడింది.

తేది: 04.01.2024
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి తరపున

నిరంకుశ వైఖరికి మూల్యం చెల్లించక తప్పదు

›› అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగంపై జైల్‌భరో ›› భగ్నం చేసిన పోలీసులు ›› జేఏసీ నాయకుల అరెస్టు


మహిళా నేతలను ఈడ్చుకు వెళ్తున్న పోలీసులు


ప్రతిఘటిస్తున్న ప్రజా సంఘాల నేత...


పోలీసులతో మహిళల వాగ్వాదం

డాబాగార్డెన్స్, జనవరి 9: వైసీపీ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్మికులపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని, మునిసిపల్ కార్మికులపై నిర్బంధాలను తక్షణం నిలిపివేయాలని అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. డాబాగార్డెన్స్ ఎల్‌ఐసీ దరి అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్‌కు వరకు జేఏసీ నేతలు, కార్మికులు వివిధ కళారూపాలతో ప్లకార్డులు పట్టుకుని బయలుదేరారు. ర్యాలీగా వెళ్తున్న వీరిని పోలీసులు డాబాగార్డెన్స్ బాటా షోరూం వద్ద అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు వాహనాల్లో పోలీస్ బ్యారెక్స్ వద్దకు తరలించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని జేఏసీ నేతలు జగ్గునాయుడు, మన్మథరావు ఖండించారు. జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మాను ప్రయోగించి తన నిరంకుశ వైఖరిని నిరూపించుకుందన్నారు. నిర్బంధాలు ఆపకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, ఆర్కేఎస్వీ కుమార్, పి.రమణ, మల్లయ్య, దేవా, పి.మణి, ఈశ్వరమ్మ, ప్రభావతి, సంతోష్‌కుమార్, శ్రావణ్‌కుమార్, చంటి, అప్పారావు, కృష్ణారావు, పైడిరాజు, సుబ్బారావు, రాంబాబు, నూకరాజు, అప్పలరాజు, రాజు , పెంటారావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయ హుండీ ఆదాయం రూ. 10లక్షలు


ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సీతమ్మధార, జనవరి 9: సీతమ్మధారలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలోని మహా గణపతి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి, షిర్డీ సాయి, అయ్యప్ప స్వామి ఆలయాల్లో హుండీలనులెక్కించారు. ఈ ఆలయ సముదాయాల్లో హుండీల ద్వారా గత ఐదు నెలల్లో రూ.10,02,260ల ఆదాయం లభించిన్లు ఆలయ ఈఓ పైలా శేఖర్‌బాబు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్ విజేత బుల్లయ్య కాలేజీ


విజేతగా నిలిచిన మహిళల జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 9: ఏయూ అంతర్ కళాశాలల పురుషుల మహిళల పవర్ లిఫ్టింగ్ టోర్నీలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీ ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకుంది.కాలేజీ మంగళవారం జరిగిన ఈ టోర్నీకి కాలేజీ కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ మధుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. సకల కోటేశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి న ఈ పోటీలకు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరరావు, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ బీఆర్ఎస్.లక్ష్మణ రెడ్డి, గంగా భవానీ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు: పురుషుల విభాగంలో ఆర్.దిలీప్‌కుమార్, ఎన్.మోహన్ రాకేష్, జే.లవకుమార్, బి.అనిల్‌కుమార్, ఎం.దుర్గాప్రసాద్, వి.జగదీష్, వి.విశ్వంత్, బాల నవీన్; మహిళల కేటగిరిలో ఈ.ప్రసన్నకుమారి, జి.పూజిత, జి.గీత, ఎస్.హేమ, ఎం.శ్యామల, ఎల్.వసంత, ఎస్.రేణుక కళ్యాణి, ఎస్.కుమందని పట్నాయక్ స్వర్ణ పతకాలు సాధించారు.

'రామమందిరం ప్రారంభోత్సవంలో భాగస్వాములు కావాలి'


కరపత్రాలు అందిస్తున్న బీజేపీ నేత వెంకటరావు

మురళీనగర్, జనవరి 9 ; అయోధ్యలో ఈనెల 22న నిర్వహించనున్న శ్రీరామ మందిరం ప్రారంభోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని 50వవార్డు బీజేపీ అధ్యక్షులు కూన.వెంకటరావు కోరారు. వార్డులోని పట్టాభిరెడ్డి తోట సత్యానగర్‌లో మంగళవారం రామ మందిర పూజ అక్షతలు పంపిణీ చేశారు. అయోధ్యలో దశాబ్దాల నాటి మందిరం పునర్నిర్మాణం విజయవంతం చేస్తూ, ప్రతి ఇంటా దీపాలు వెలిగించడం, రామ భజన, కీర్తనలు చేపట్టాలన్నారు. ఇంటింటికీ కరపత్రాలు, అయోధ్య మందిరం ఫొటోను మహిళలు, కాలేజీ విద్యార్థినులు, గ్రామ పెద్దలతో కలసి అందించారు.

ఏపీయూఎస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా రామలక్ష్మి


రామలక్ష్మి

అక్కయ్య పాలెం, జనవరి 9: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా అనపర్తి రామలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె పదవీ కాలం రెండేళ్ల ఉంటుంది. రామలక్ష్మి గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలో ని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పాఠశాల హెచ్‌ఎం బి.లక్ష్మీనరస, సహచర ఉపాధ్యాయులు, సంఘం జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, త్రినాధమూర్తి, నగర ప్రధాన కార్యదర్శి ఎంఎస్‌వీ విశ్వనాథం, రాష్ట్ర బాధ్యులు ఎంపీ శ్రీనివాస్, చిరంజీవి అభినందించారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: జేసీ


రక్తదానం చేస్తున్న జేసీ విశ్వనాథన్

సీతంపేట, జనవరి 9: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఈనెల 19న తేదీన అమరావతిలోని స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణతదితర క్రతువుల నిర్వహణను పురస్కరించుకొని జనభాగీదారి పేరిట చేపట్టిన చైతన్య ర్యాలీని మంగళవారం జేసీ స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడారు. జేసీ, డీఆర్డీఏ పీడీ, డీపీవో ఇతర అధికారులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.మోహన్ కుమార్, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డీపీఓ శ్రీనివాసరావు, డీఈవో చంద్రకళ, యూసీడీ పీడీ పాపునాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, జీవీఎంసీ జేడీ శ్రీనివాసరావు, డీఎల్డీవో పూర్ణిమాదేవి, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'గీతం' ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ


కళ్లద్దాలు అందిస్తున్న గీతం విద్యా సంస్థల చైర్మన్ శ్రీభరత్

అక్కయ్యపాలెం, జనవరి 9 : గ్రేటర్ 45వ వార్డులో టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో 17 మందికి కళ్లద్దాలను మంగళవారం విశాఖ పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి, గీతం విద్యా సంస్థల చైర్మన్ ముతుకుమిల్లి శ్రీభరత్ పంపిణీ చేశారు. గత నెలలో గీతం ఆస్పత్రి ద్వారా ఉచిత వైద్య సేవల్లో భాగంగా కంటి పరీక్షలను స్థానికులు చేశారు. వీరిలో అవసరమైన 17 మందికి కళ్లద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, నాయకులు షేక్ బాబ్జీ, కోట నరేష్, పలిశెట్టి అప్పన్న, అనసూరి మధు, గొలగాని సౌజన్య, కె.అప్పలనరసమ్మ, సూరాడ సత్యవతి, పీలా నరేంద్ర, దుమ్ము రమణ, సుగల లక్ష్మణ, దుంప శేఖర్ పాల్గొన్నారు.

'బిల్కిస్ భానో కేసులో సుప్రీం తీర్పు భేష్'



మాట్లాడుతున్న మహిళా చేతన కార్యదర్శి పద్మ

డాబాగార్డెన్స్, జనవరి 9: బిల్కిస్ బానో అత్యాచార కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నట్లు మహిళా చేతన ప్రధాన కార్యదర్శి కె.పద్మ తెలిపారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2002లో జరిగిన గుజరాత్ మారణకాండంలో బిల్కిస్ భానో సామూహిక అత్యాచారానికి గురై బిడ్డతో సహా ఏడుగురు కుటుంబ సభ్యులను కోల్పోయినట్లు గుర్తుచేశారు. 2008లో ఈ కేసుకు సంబంధించి మహారాష్ట్ర ముంబై సెషన్స్ కోర్టు 11 మందిని నేరస్తులుగా పరిగణించి జీవిత ఖైదు విధించిందని తెలిపారు. నిందితుడు రాదే శ్యామ్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారన్నారు. వాస్తవాలు తెలియజేయకపోవడంతో సుప్రీంకోర్టు తీర్పు మేరకు గుజరాత్ ప్రభుత్వం 2022 ఆగస్టు 15న నిందితులను విడుదల చేసిందని వివరించారు. దీనిపై స్పందించి సోమవారం సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వం ఈ నిందితుల విడుదలను రద్దుచేసి మూడు వారాల్లో తిరిగి వారు జైల్‌కు వెళ్లాలని తీర్పునివ్వడంపై సంతోషం వ్యక్తంచేస్తున్నామన్నారు.హెచ్ఆర్ఎఫ్ అనురాధ, భారత నాస్తిక సమాజం రాంప్రభు, న్యాయవాది ఐ.ఎం.అహ్మద్, ముస్లిం దింకర్స్ జహాఆరా పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం మండల బీజేపీ అధ్యక్షురాలిగా మళ్ల లక్ష్మి

అక్కయ్యపాలెం, జనవరి 9 : అక్కయ్యపాలెం మండల (42, 43, 44 వార్డులు) బీజేపీ అధ్యక్షురాలిగా రామచంద్రానగర్‌కు చెందిన మళ్ల లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమెకు మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి సురేష్‌బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి

›› దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ


బాబు ష్యూరిటీ కరపత్రాలు అందిస్తున్న గండి బాబ్జీ, పార్టీ శ్రేణులు

పూర్ణామార్కెట్, జనవరి 9: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని దక్షిణ నియోజకవర్గ ఆ పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జీ పిలుపునిచ్చారు. మంగళవారం గ్రేటర్ 38వ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ గొడి విజయలక్ష్మి, గోడి నరసింహాచారితో కలసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంతోనే అభివృద్ధి , సంక్షేమం సాధ్యమన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకం వల్ల ప్రయోజనాలతో రూపొందించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

వెంకటేశునికి పొన్నాకల హారతి


భక్తుల చేతుల్లో హారతి పళ్లాలు

మురళీనగర్, జనవరి 9 ; మురళీనగర్ శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చేపడుతున్న శ్రీ గోదాదేవి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పొన్నాకల హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్టు ఆలయ ఈఓ బండారు.ప్రసాద్ తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో 24వ రోజు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని భక్తులతో నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో గ్లోబల్ జాబ్ ప్రొగ్రామ్

జ్ఞానాపురం, జనవరి 9: ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ శిక్షణకు టెక్‌బీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో శుక్రవారం గ్లోబల్ జాబ్ ప్రొగ్రాంలో భాగంగా అర్హత పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు 6నుంచి 12 నెలల పాటు శిక్షణ అందించడంతోపాటు ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు 10వేలు స్టైఫండ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తదతరులు పాల్గొన్నారు.

'టచ్‌స్టోన్' ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

మహారాణిపేట, జనవరి 9: టచ్‌స్టోన్ సేవాసంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలుఅందిస్తున్నట్టు సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తి దాస్ తెలిపారు. కేజీహెచ్‌లో రోగులకు వారి కుటుంబ సభ్యులకు ఈ సంస్థ 12ఏళ్లుగా భోజన వసతిని అందిస్తుంది. ఈక్రమంలో శాంతి ఆశ్రమం, రామ్‌నగర్‌లోని సేవాసదన్, కైలాసపురం పోర్టు హైస్కూల్ తదితర పాఠశాలల్లో చదువుతున్న సుమారు700 మందికి సైతం మధ్యాహ్న భోజనసేవలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. విశాఖ పోర్టు అథారిటీ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి అనంతరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

సంతకాల సేకరణ ప్రారంభం

సీతంపేట, జనవరి 9: అమరావతిలో ఈ నెల 19వ తేదీన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల శిల్పం ఆవిష్కరణ సందర్భంగా 25వ వార్డు సీతంపేటలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం పేరిట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుకు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి కార్పొరేటర్ గోవింద్ నివాళులర్పించారు. అనంతరం సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ నాయకులు, సచివాలయం సెక్రటరీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపంగా బిర్లా జంక్షన్ సర్వీసు రోడ్డు


రహదారిపై నిలిచిన మురుగునీరు

మాధవధార, జనవరి 9 ; బిర్లా జంక్షన్ హైవేలో గెడ్డ నీరు రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తోంది. వారం రోజులుగా జంక్షన్‌లో దుర్గంధం, మురికి నీటి మధ్యనే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. జీవీఎంసీలో పారిశుధ్య కార్మికుల సమ్మె ప్రభావంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. వార్డు శానిటరీ అధికారి పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో స్థానికులు, హైవేలో ప్రయాణికులు, రోడ్లపై వాణిజ్య దుకాణాల నిర్వాహకులు నరకం చూస్తున్నారు. జోన్-5 ప్రజారోగ్య విభాగం, జెడ్సీ ఇకనైనా శ్రద్ధతీసుకుని మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

యువ శాస్త్రవేత్త అవార్డు గ్రహీతకు అభినందన

సీతంపేట, జనవరి 9: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో భౌగోళిక శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫ్యాకల్టీ డాక్టర్ ఎం.గంగరాజు నేషనల్ ఎన్విరాల్‌మెంటల్ సైన్స్ అకాడమీ ద్వారా 2023- యువ శాస్త్రవేత అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు కేసీ రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్‌కె చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వీ హెచ్ శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం అవార్డు పొందిన డాక్టర్‌గంగరాజును అభినందించారు. గంగరాజు విశాఖ జిల్లాలోని గిరిజన, తీరా ప్రాంతాలకు మధ్య వ్యాధుల తీవ్రత వ్యత్యాసం, సుదూరగ్రాహక శాస్త్రం, భౌగోళిక సమాచార వ్యవస్థ అనువర్తనలతో పరిశోధన పత్రం ప్రచురించినందుకు గాను ఈ అవార్డు లభించింది. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సోమేశ్వర రెడ్డి, జె.లక్ష్మణ బాబు పాల్గొన్నారు.

గ్రేటర్ బడ్జెట్ రూ.5,457.23 కోట్లు

... 5వ పేజీ తరువాయి

కావడం విశేషం. భవిష్యత్తులో నగరంలో రోడ్ల విస్తరణ, ఫ్లై ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం, సుందరీకరణ పనులు చేయాల్సి ఉంటుందనే ఉద్దేశంతో ఇంజనీరింగ్ విభాగానికి భారీగా కేటాయింపులు చూపించారు. మొత్తం బడ్జెట్‌లో 25 శాతానికిపైగా అంటే రూ.1,366.36 కోట్లు ఇంజనీరింగ్ విభాగానికే కేటాయించారు. ఇక పలు కొత్తప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉండడంతో రూ.1,054.45 కోట్లు కేటాయింపులు చూపించడం విశేషం. మొత్తం బడ్జెట్‌లో రూ.176.09 కోట్లు సాధారణ పరిపాలన విభాగానికి, వీధి దీపాల నిర్వహణకు రూ.163.65 కోట్లు, టౌన్‌ప్లానింగ్ విభాగానికి రూ.63.41 కోట్లు, పార్కులు, శ్మశానాలు, సమాధుల పరిరక్షణ, అభివృద్ధికి రూ.181.35 కోట్లు, ప్రజారోగ్యానికి రూ.526.11 కోట్లు, నీటి సరఫరా విభాగానికి రూ.359.99 కోట్లు, అమృత్ పథకానికి రూ.504 కోట్లు, ఆర్థిక సంఘం నిధులతో చేసే పనుల కోసం రూ.498.4 కోట్లు, విదేశీ నిధులతో చేపట్టే ప్రాజెక్టులకు రూ.191.05 కోట్లు, యూసీడీ విభాగానికి రూ.25.74 కోట్లు, విద్యా విభాగానికి రూ.5.49 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు బడ్జెట్‌లో పొందుపరిచారు.

ఇక ఆదాయం విషయానికి వస్తే సాధారణ పరిపాలనా విభాగం ద్వారా రూ.1,014.69 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.759.11 కోట్లు, ప్రాజెక్టుల ద్వారా రూ.844.10 కోట్లు, టౌన్‌ప్లానింగ్ ద్వారా రూ.332.94 కోట్లు, యూసీడీ విభాగం ద్వారా రూ.13.5 కోట్లు, విద్యా విభాగం ద్వారా రూ.15 లక్షలు, పార్కులు, శ్మశానాల ద్వారా రూ.20 కోట్లు, నీటి సరఫరా విభాగం కింద రూ.462.15 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.312 కోట్లు, విదేశీ సంస్థలు, బ్యాంకుల ద్వారా రూ.191.05 కోట్లు, ఆర్థిక సంఘం నుంచి రూ.586.25 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సుల రూపంలో రూ.293.75 కోట్లు మొత్తం రూ.4,949.89 కోట్లు సమకూరుతుందని అంచనా వేశారు. ప్రారంభ నిల్వ రూ.664.33 కోట్లతో కలిపితే మొత్తం జమలు రూ.5,614.22 కోట్లుగా ముసాయిదా బడ్జెట్‌లో పొందుపరిచారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ముగింపు నిల్వ కింద రూ.156.99 కోట్లు చూపించారు. ఇప్పటికే ముసాయిదా బడ్జెట్‌ను స్టాండింగ్ కమిటీ ఆమోదించడంతో కౌన్సిల్ సమావేశంలో ఆమోదించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించాల్సి ఉంటుందని జీవీఎంసీ అధికారులు తెలిపారు.

బడ్జెట్ ముసాయిదాపై విపక్షాలు అభ్యంతరం

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్ ముసాయిదాపై విపక్షాలు తీవ్రస్థాయిలో అభ్యంతరం తెలిపాయి. అంకెలగారడీ అంటూ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలాశ్రీనివాసరావు విమర్శించారు. గత బడ్జెట్‌లో ఎస్సీఎస్టీలకు ఎంత ఖర్చు చేశారనేది కూడా చూపించలేదని, వారి నిధులను వారికి ఖర్చుపెట్టే పరిస్థితి లేకపోవడం అన్యాయమన్నారు. ప్రతి కార్పొరేటర్‌కు రూ.ఐదు కోట్లు కేటాయిస్తూ బడ్జెట్‌లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బడ్జెట్‌ను తాము ఆమోదించడం లేదని మేయర్‌కు స్పష్టంచేశారు. టీడీపీ కార్పొరేటర్ రాపర్తి కన్నా మాట్లాడుతూ గత మూడేళ్లలో బడ్జెట్‌లో చూపించిన రూ.777.65 కోట్లకు సంబంధించిన ఖర్చులపై 1,407 అభ్యంతరాలను రాష్ట్ర ఆడిట్ జనరల్‌తోపాటు లోకల్ ఆడిట్ అధికారులు జీవీఎంసీకి పంపించారన్నారు. వీటికి అధికారులు ఎలాంటి సమాధానం ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఆయా శాఖల అధికారుల నుంచి వచ్చిన అభ్యంతరాలను బడ్జెట్‌లో జమ, ఖర్చులతోపాటు ఎందుకు చూపించడం లేదని మేయర్‌ను నిలదీశారు. ఇకపై వాటి వివరాలను కూడా అందుబాటులో ఉంచుతామని అదనపు కమిషనర్ వర్మ వివరణ ఇచ్చారు. జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మేయర్ కూడా తమలాగే కార్పొరేటర్‌గానే గెలిచినప్పటికీ, వారి వార్డులో జరిగినట్టు మిగిలిన వార్డుల్లో ఎందుకు అభివృద్ధి చేయడం లేదని పోడియం ముందుకు వెళ్లి ప్రశ్నించారు. దీనికి మేయర్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత మిగిలిన జనసేన కార్పొరేటర్లు అభ్యంతరం తెలపడంతో సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు స్టాలిన్, బి.గంగారావు మాట్లాడుతూ వాస్తవ ఖర్చులు, ఆదాయాన్ని చూపించకుండా, ఏదో గొప్పగా ఉంటుందని బడ్జెట్‌లో ఊహాత్మక లెక్కలు చూపించారని విమర్శించారు. ముసాయిదాను సవరించాలని డిమాండ్ చేశారు. విపక్షాలు బడ్జెట్ ముసాయిదాను తిరస్కరించాలని డిమాండ్ చేస్తుండగానే మేయర్ గొలగాని హరివెంకటకుమారి జోక్యం చేసుకుని, కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రతి వార్డుకు రూ.ఐదు కోట్లు కేటాయిస్తామని చెప్పి బడ్జెట్ ముసాయిదాను ఆమోదిస్తున్నట్టు ప్రకటించి పోడియం దిగి వెళ్లిపోయారు.

న్యాయవాదుల పోరుబాట

... 5వ పేజీ తరువాయి

బార్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనిపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు బుధవారం ర్యాలీగా తరలి వెళతామని, ప్రజలు, ఉద్యోగులు, వర్తకులు అంతా కలిసి రావాలని న్యాయవాదులు పిలుపునిచ్చారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పలువురు న్యాయవాదులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఈ చట్టంపై వారి అభిప్రాయాలు వెల్లడించారు.

విశాఖ స్టేషన్‌పై వివక్ష

... 5వ పేజీ తరువాయి

పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కరించాలంటూ జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ పూర్వ సభ్యులు గజపతిరావు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ రైళ్లన్నింటినీ రెండు దిశల్లోను విశాఖపట్నం స్టేషన్ మీదుగా నడపాలని కోరారు. లేదంటే, సిబ్బంది మార్పు కోసం నార్త్ సింహాచలంలో పెట్టిన స్టాప్‌ను స్టాపేజీగా మార్చాలని, అక్కడ ప్రయాణికులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.

'నాడు-నేడు'కు గ్రహణం

... 5వ పేజీ తరువాయి

గదులు, వంటశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశారు. మిగిలినచోట్ల పనులు నిలిపివేశారు. పాఠశాలల అభివృద్ధి కమిటీల ఖాతాల్లో నిధుల ఉన్నంత మేరకు పనులు చేపట్టి.ఆ తరువాత నిలిపివేశారు. అక్కడక్కడా ప్రధానోపాధ్యాయులు అప్పులు చేసి స్లాబ్‌లు వేశారు. ఇంకా మేస్త్రీలకు మజూరీ సొమ్ములు, స్లాబ్ డెక్కింగ్ మెటీరియల్ సరఫరాదారులకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. పేమెంట్ ఇస్తే తప్ప చంద్రంపాలెం పాఠశాలలో డెక్కింగ్ మెటీరియల్ తీసుకువెళ్లబోనని సరఫరాదారుడు ఇటీవల వరకూ మొండికేశారు. ఉపాధ్యాయులు నచ్చజెప్పడంతో పక్షం రోజుల క్రితం డెక్కింగ్ తొలగించారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలకు 20 అదనపు గదులు మంజూరుకాగా ఎనిమిది గదుల నిర్మాణం పూర్తయ్యింది. మరో 12 గదులకు స్లాబ్‌లు వేశారు. ఆ తరువాత పనులకు నిధులు లేకపోవడంతో మధ్యలో నిలిపివేశారు. ప్రస్తుతం జిల్లాలో పలుచోట్ల పనులు సగంలో నిలిచిపోవడంతో విద్యార్థులు తిరిగేందుకు ఇబ్బందులు వస్తున్నాయని టీచర్లు వాపోతున్నారు. జిల్లాలో ప్రస్తుతం రెండో దశ పనులు పూర్తిచేయాలంటే ఇంకా రూ.36.52 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ ఇప్పటికిప్పుడు సొమ్ములు విడుదలైనా పనులు పూర్తిచేయాలంటే ఆరు నెలలు పడుతుందని చెబుతున్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VANDRASI ADINARARAYANA (Old Name), S/o. Vandrasi Potti Ramayya, resident of 2-92, Ungata Street, Mettavalasa, Vizianagaram. Change my name from VANDRASI ADINARAYANA (Old Name) to VANDRASI ADINARAYANA (New name). Henceforth I am being called as VANDRASI ADINARAYANA (New name), S/o. Vandrasi Potti Ramayya for all purposes.
AJV_164640

CHANGE OF NAME

★ I, BOLISETTI SAI SANTOSHI RESHMA (New Name), D/o. BOLISETTI SRINIVASA RAO, previously called BOLISETTI SAI SANTOSH RESHMA (Old Name), Resident of D.No. 10-3-8/7 Flat No.107, Vaisakhi Residency, Opp. Sampath Vinayaka Temple, Kailash Metta, Visakhapatnam, Andhra Pradesh - 530003. Now changed my name from BOLISETTI SAI SANTOSH RESHMA (Old Name) to BOLISETTI SAI SANTOSHI RESHMA (New Name). Today onward use my New Name for all further Transactions.
AJV_164642

డాక్యుమెంట్ పోయినది

★ పింగ్ మురళీ మోహన్, S/o. ఎల్.శేషగిరిరావు (లేట్), డి-3, సత్యసాయి విహార్, నరసింహనగర్, విశాఖపట్నం, అను నేను తేది.03-01-2024న జైలు రోడ్ కోర్టు ఆటోలో వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ (No. 513/2001 SRO, ద్వారకానగర్) పోయినది. ఎవరికైనా దొరికిన యెడల 9246622337 నెంబరుకు తెలియజేయగలరు.
AJV_164641

WANTED

★ [illegible]
AJV_11498

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులను సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటనలకు లేదా ప్రచురించిన క్లెయిమ్‌లకు ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించిన పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించడమేగాక/క్లెయిమ్స్ చెల్లించే వారి మోసాలకు ప్రభావితులైతే వాటికి ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176 9966165093

క్రీడలతో ఆరోగ్యం



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

మహారాణిపేట, జనవరి 9: క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక స్థైర్యం కల్పిస్తాయని దక్షిణ నియోజకవర్గ మత్స్యకార జనసేన నాయకుడు చీకటి రమేశ్ తెలిపారు. మంగళవారం ఫిషింగ్ హార్బర్ వద్ద సాయి యూత్ బాక్సింగ్ క్లబ్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాక్సింగ్ పోటీలలో విజేతలకు బహుమతులను ఆయన ముఖ్య అతిథిగా అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, కంచెం నాగరాజు, సాదిక్ సేవాక్ రామారావు, ఆదినారాయణ, వాసుపల్లి దుర్గారావు రాఘవ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వతేజలో ఫుడ్ ఫెస్టివల్

అక్కయ్యపాలెం, జనవరి 9: తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఐ.భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు పోషకాహారంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ఐ.సునీత, ఇన్‌చార్జి కె. ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

అక్కయ్యపాలెం, జనవరి 9 : గ్రేటర్ 26వ వార్డు శంకరవానిపాలెంలోని వాణీ విద్యాలయం పాఠశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త, సహృదయసాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ పండగ ప్రాధాన్యత వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎంపీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎంఎస్ శైలజ పాల్గొన్నారు.

యువతకు శిక్షణతోపాటు ఉపాధి కల్పన

›› ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్‌కుమార్



కార్యక్రమంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, అతిథులు

అక్కయ్యపాలెం, జనవరి 9 : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌ను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరులను సిద్ధం చేసేందుకు ఇప్పటికే స్కిల్ క్యాస్టిడింగ్ ఏజీ సిస్ మెన్ స్వీకరించినట్టు చెప్పారు. పరిశ్రమ ప్రాంగణంలో శిక్షణ ఇవ్వడానికి ఇండస్ట్రీ కన్సల్టెడ్ స్కిల్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రాం అనే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 90-40 రోజులపాటు వివిధ కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తామన్నారు. జేఎన్‌టీయూ (జాబ్‌ఫెయిర్) సహాదారులు గాడి శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం ఏపీ ఎస్ఎస్‌డీసీ, రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాజ్ అవగాహన ఒప్పందం కుదిరింది. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, కె.దినేశ్‌కుమార్, లక్ష్మి, జేమ్స్ ఎ రాఫెల్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముని అక్షితలతో శోభాయాత్ర

అగనంపూడి, జనవరి 9: జీవీఎంసీ 85వ వార్డు పరిధి డొంకాడ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షితల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీరాముడి పల్లకీలో అక్షితలతో శోభాయాత్రను జరిపారు. కోలాటాలు, తప్పెడగుళ్లు, భజనలు, శ్రీరామ నామస్మరణతో ఊరేగింపు చేశారు. భక్తులకు అక్షితలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు జనసేన నేత దాసరి త్రినాధరావు, సన్యాసిరావు, బొబ్బరి అప్పారావు, కరణం శ్రీను, అట్టా అప్పారావు, వెంకటరమణ, రాము, పెంటారావు, బల్ల సత్తిబాబు, దుర్గారావు, గణేశ్, శ్రీను, నూకరాజు, అచ్చిబాబు, నగేశ్, అప్పలరాజు, ప్రసాద్, విశ్వహిందూ పరిషత్ సభ్యుడు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రిలే నిరాహార దీక్షలు

మల్కాపురం, జనవరి 9: డాక్‌యార్డు ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం విజయనగరం గేటు వద్ద రెండు రోజుల పాటు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలోని కార్మికులకు అన్నివిధాల అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం తమకు న్యాయం చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు నేవల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్, ఇండియన్ నేవల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీహరిపురంలో రైల్వే కౌంటర్ ఏర్పాటు

మల్కాపురం, జనవరి 9: శ్రీహరిపురం మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆథరైజ్డ్ రైల్వే కౌంటర్‌ను 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేశ్ మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రాంతంలో రైల్వే కౌంటర్ లేకపోవడం వల్ల స్థానికులంతా అటు రైల్వే స్టేషన్‌కు గా ఇటు గాజువాకకు కానీ టికెట్ల కోసం వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆ కష్టాలు ఉండవని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మోదయ ట్రావెల్స్ అధినేత సత్యనారాయణ, కనకమహాలక్ష్మి దేవస్థానం డైరెక్టర్ మళ్ల ధనలత, నాయకులు పూండి మల్లేశ్వరరావు, కె.నూకరెడ్డి, లోవరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాపురం, జనవరి 9: గ్రేటర్ 58వ వార్డు పరిధి శ్రీనివాసనగర్‌లో మంగళవారం కార్పొరేటర్ గులిగిందల లావణ్య పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కాలువలు శిథిల స్థితికి చేరాయని ప్రజలు వివరించారు. ఆయా పనులకు సంబంధించి అంచనాలను రూపొందించాలని ఆమె అధికారులను కోరారు. వైసీపీ నాయకులు గులిగిందల కృష్ణ, భాస్కర్, గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా చదివితే ఉన్నత లక్ష్యాలు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

గాజువాక, జనవరి 9: ఇక్కడి వుడా కాలనీలో గల ఓక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం లిట్ ఫిఈస్టా ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ మేకర్ అవార్డు గ్రహీత డాక్టర్ మనిజిరి ప్రభు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఒత్తిడి లేకుండా చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు స్కిట్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాస్కో ర్నిస్, స్కూల్ ఛైర్మన్ ఎ.బాలరెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్ ప్రణయ్‌దీప్‌రెడ్డి, డీన్ ఫిలోమిన, ప్రిన్సిపాల్ కోమలిదేవి, తదితరులు పాల్గొన్నారు.

నిరసనల మధ్య చెత్త తరలింపు

వేపగుంట, జనవరి 9: జీవీఎంసీ 94వ వార్డు పరిధిలోని బీసీ కాలనీ, నాలుగురోడ్ల కూడలి పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారాన్ని లారీల్లో తరలించేందుకు యత్నించగా పారిశుధ్య సిబ్బంది అడ్డుకుని నిరసన తెలిపారు. దీంతో జీవీఎంసీ అధికారులు పెందుర్తి పోలీసులుకు సమాచారం అందించడంతో వారు వచ్చి కార్మికులను సముదాయించారు. ఈ క్రమంలో కార్మికులు, అధికారులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసుల సహకారంతో వాహనాల్లో చెత్తను తరలించారు.

సినిమా గైడ్

- **దెవిల్ :** జగదాంబ, వెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **బబుల్ గమ్ :** శరత్, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **సలార్ :** మెలోడి, సంగం, శారద, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లిఖిత(శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **పిండం :** మోహిని (గాజువాక)
- **ఆక్వామెన్ :** సుకన్య(గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **హాయ్ నాన్న :** మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస),

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 20, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 56, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 52, బీరకాయలు 54, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 20, క్యాబేజీ 16, క్యారెట్ 36, దొండకాయలు 30, బంగాళదుంపలు 19, అరటికాయ (పెద్దది) 7, అల్లం (పాతది) 110, మునక్కాడలు (కిలో) 76, బరబాటి 48, ముల్లంగి 22, నిమ్మకాయలు (కిలో) 60, గోరుచిక్కుడు 42, దోసకాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 230, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 36, ఆగాకర 84, పొటల్స్ 60, కీరదోస 24, క్యాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 15, చేమదుంపలు 56, చిలగడదుంపలు 28, కంద 56, దేముడుచిక్కుడు 38, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 26, మామిడి అల్లం 60, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629

చికెన్ ధరలు

బ్రాయిలర్		
రైతు ధర	--	65
ఫారం ధర	--	85
విత్ స్కిన్	--	140
స్కిన్‌లెస్	--	150

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



గాజువాక వినాయకనగర్‌లో రోడ్డుపై చెత్త



కొత్తగాజువాకలో రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

కంపు కొడుతున్న వీధులు

ఒకపక్క చెత్త.. మరోపక్క మురుగు నీరు రహదారులపై పారుతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి చెత్త కుప్పలను తరలించాలని వేడుకోలు

గాజువాక, జనవరి 9: మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెకు దిగడంతో గాజువాక పరిధిలోని అన్ని ప్రాంతాలు అధ్వానంగా తయారయ్యాయి. జోనల్ పరిధిలో ఉన్న ఇరవై వార్డుల్లో ఏ మూలనా చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. ఎక్కడికక్కడ రోజుల తరబడి చెత్త పెద్దఎత్తున తిష్ఠ వేయడంతో భరించరాని దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పల వద్దకు కుక్కలు, పందులు, పశువులు చేరి చెల్లాచెదురు చేస్తుండడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. చెత్తంతా రహదారుల పైకి చేరడంతో రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనదారులు ముక్కులు మూసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. చెత్త మూలంగా దోమలు, ఈగలు వృద్ధి చెంది ఇళ్లలోకి ప్రవేశిస్తుండడంతో ఎక్కడ అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలుతాయోనని ప్రజలు భీతిల్లుతున్నారు. కాగా రాత్రి సమయాల్లో పలువురు చెత్త కుప్పలకు నిప్పు పెడుతుండడంతో పెద్దఎత్తున పొగ వ్యాపించి ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని పలువురు చెబుతున్నారు. దుర్వాసనతో కూడిన పొగ పరిసర ప్రాంతాలకు వ్యాపిస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు శ్వాసకోస సమస్యలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. వీధుల్లో చెత్త అధికమవుతుండడంతో పలువురు తమ ఇళ్లలోని చెత్తాచెదారాన్ని కాలువల్లో పడేస్తున్నారు. కాలువలు వ్యర్థాలతో పేరుకుపోయి మురుగు నీరు దిగువ ప్రాంతాలకు పారే మార్గం లేక రహదారులపై పారుతోంది. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు స్థానికులు నానాపాట్లు పడుతున్నారు.



అగనంపూడి రహదారిపై చెత్త



హరిజన జగ్గయ్యపాలెం ప్రధాన రోడ్డులో చెత్తాచెదారం

అగనంపూడి: పారిశుధ్య కార్మికుల సమ్మె ప్రభావంతో 79, 85 వార్డుల పరిధిలోని అగనంపూడి, ఉక్కు నిర్వాసిత కాలనీలు, ఫార్మాసిటీ పునరావాస గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలే కనిపిస్తున్నాయి. రోజుల తరబడి చెత్త పేరుకుపోవడంతో పారిశుధ్యం క్షీణించి పోయింది. ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు పారిశుధ్య నిర్వహణ పనులు అప్పగించినా వారు పట్టించుకోవడం లేదు. దీంతో వీధుల్లో దుర్వాసన రాజ్యమేలుతోంది. డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పొంగిపొర్లుతోంది. అందువల్ల ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి చెత్తాచెదారాన్ని తరలించాలని స్థానికులు కోరుతున్నారు.


అక్కిరెడ్డిపాలెం: తమ సమస్య పరిష్కారం కోరుతూ గత పదిహేను రోజులుగా కాంట్రాక్టు పారిశుధ్య సిబ్బంది సమ్మె చేస్తుండడంతో 68, 69 వార్డుల పరిధిలోని పలు కాలనీల ప్రధాన రహదారులన్నీ చెత్త కుప్పల్లా మారాయి. అధికారులు ప్రత్యేక సిబ్బందితో కొన్నిచోట్ల చెత్తను తొలగిస్తున్నప్పటికీ మంగళవారం అక్కిరెడ్డిపాలెం, మింది, హరిజనజగ్గయ్యపాలెం కాలనీ ప్రధాన రహదారులతో పాటు శీలానగర్‌లో పలుచోట్ల చెత్తకుప్పలు గుట్టలు గుట్టలుగా దర్శనమిచ్చాయి. చెత్త కుప్పలను పశువులు చెల్లాచెదురు చేస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం వస్తోందని స్థానికులతో పాటు ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు.

సీఎం జగన్ పాలనలో కార్మికులకు తీవ్ర నష్టం

టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు

మల్కాపురం, జనవరి 9: రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టనప్పటి నుంచి కార్మికులకు తీవ్ర నష్టపోతుందని, ఏ ఒక్క కార్మికుడు కూడా ప్రశాంతంగా లేడని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి చిత్తూరు జిల్లా కుప్పం వరకు చేపట్టిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర మంగళవారం సాయంత్రం శ్రీహరిపురం చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులంతా తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కి పోరాడుతున్నా కనీసం పట్టించుకోకుండా జగన్ సైకోలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంతి అయితేనే కార్మిక వర్గానికి మంచి రోజులు వస్తాయన్నారు. ప్రకృతిపరమైన ఇసుకను సీఎం, ఆయన అనుచరులు దోచేస్తూ భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, సైకో జగన్‌ను ఇంటికి పంపించాలని కోరారు. 'పశ్చిమ' ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఓటు అనే ఆయుధంతో జగన్ బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యతతో వైసీపీని ఇంటికి సాగనంపాలన్నారు. ఈ సభకు టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు అధ్యక్షత వహించగా టీడీపీ 61వ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ్, 58వ వార్డు అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, నాయకులు ఉరుకూటి డేవిడ్, కె.ఆదినారాయణ (ఆది), పెద్దాడ భూలోకరాజు, జనసేన పార్టీ 'పశ్చిమ' సమన్వయకర్త అంగ దుర్గాప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.



వేదికపై గొట్టుముక్కల రఘురామరాజు, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తదితరులు

విధుల నుంచి తొలగిస్తే సీఎం జగన్ పోస్టును ఊడగొడతాం

దీక్షా శిబిరంలో అంగన్‌వాడీ నాయకుల హెచ్చరిక

పెందుర్తి, జనవరి 9: తాము శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం రెచ్చగొటే ధోరణిని అవలంబిస్తోందని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు మండిపడ్డారు. తమను ఉద్యోగాలనుంచి తొలగిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోస్టును ఊడగొడతామని హెచ్చరించారు. న్యాయ సమ్మతమైన తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గత కొన్ని రోజులుగా నిరవధిక దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఇక్కడి అంబేడ్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలో తొమ్మిది మంది అంగన్‌వాడీలు కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా సీఎం జగన్ మొండి వైఖరిని వీడకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటానన్నారు. తొలుత ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల పెందుర్తి, గాజువాక, పెదగంట్యాడ మండలాలకు చెందిన పలువురు అంగన్‌వాడీలు పెద్దసంఖ్యలో ఇక్కడకు తరలివచ్చి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాత్రికి దీక్షా శిబిరంలోనే పలువురు నిద్రించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిత, జిల్లా అధ్యక్షురాలు బృంద, అంగన్‌వాడీ మండల శాఖ ప్రతినిధులు దేవి, లక్ష్మి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు

పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

పెదగంట్యాడ, జనవరి 9: సంక్రాంతి సంబరాలను మంగళవారం పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. బీసీ రోడ్డులోని చైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులకు భోగి పండ్లు పోయడం, గొబ్బెమ్మ, సంక్రాంతి పాటలు పాడడం, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుని కీర్తనలు, పిట్టలదొర, కొమ్మదాసుడు, వంటి వేషధారణల్లో విద్యార్థులు సందడి చేశారు. భోగి మంటల చుట్టూ ఉత్సాహంగా పాటలు పాడారు. పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కనకవల్లి, హెచ్‌ఎంలు ఎస్.రామచంద్రన్, మంచన్‌కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న రవీంద్రభారతి విద్యార్థులు

కూర్మన్నపాలెం: ఇక్కడి రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించారు. విద్యార్థులకు భోగి, సంక్రాంతి, కనుమ పండగల విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు.

ఉక్కు సీజీఎంతో భద్రతా కమిటీ ప్రతినిధులు భేటీ

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 9: స్టీల్‌ప్లాంట్ సీజీఎం (వర్క్స్) సోబ్తితో ఉక్కు భద్రతా కమిటీ ప్రతినిధులు మంగళవారం భేటీ అయ్యారు. భద్రతాపరంగా కర్మాగారంలో మరిన్ని చర్యలు చేపట్టాలని, ఆయాచోట్ల భద్రతా సిబ్బందిని నియమించాలని, భద్రతను మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని సీజీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు కేఎస్‌ఎన్ రావు, నాయకులు జె.రామకృష్ణ, ఎస్‌వీ చిన్నంనాయుడు, మీరా, భాస్కర్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి వైభవంగా ధనుర్మాస పూజలు

అగనంపూడి, జనవరి 9: జీవీఎంసీ 79 వార్డు పరిధి శాంతినగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. 24వ పాశురాన్ని చదివి భక్తులకు దాని విశిష్టతను వివరించారు. బుధవారం తీరువీధి ఉత్సవంలో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలతో పరిసర ప్రాంతాల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త ఈకే చారి తెలిపారు. స్థానిక నాయకులు గొల్లవిల్లి వెంకటరావు, కనకభవానీ, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారికి పూజలు చేస్తున్న అర్చకులు

పెందుర్తి: ఇక్కడి వెంటాద్రి శిఖరంపై ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారిని సుప్రభాత సేవతో అర్చకులు మేల్కొలిపి తీర్థ గోష్ఠి జరిపి నక్షత్ర హారతులిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు తిరుప్పావై పఠనం గావించారు. గోదాదేవికి కుంకుమ పూజలు చేశారు.

వేపగుంట: నాయుడుతోటలోని రవినగర్ శేషాద్రి కొండపై ఉన్న కల్యాణ వేంకటేశ్వరాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శ్రీవారిని ప్రత్యేకంగా ప్రత్యేక అలంకరించి అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని పట్టుచీరతో అలంకరించగా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వేపగుంట బీసీ కాలనీలోని వేంకటేశ్వరాలయంలోనూ ధనుర్మాస్త్సోవాలను నిర్వహిస్తున్నారు.

28 మంది కొత్త లబ్ధిదారులకు పెన్షన్లు అందజేత

పెందుర్తి-రూరల్, జనవరి 9: గ్రేటర్ 95వ వార్డులోని పలు సచివాలయాల పరిధిలో కొత్తగా పెన్షన్లకు ఎంపికైన 28 మంది లబ్ధిదారులకు మంగళవారం చీమలాపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మన దేముడు పింఛన్లను అందజేశారు. మార్కెటింగ్ డైరెక్టర్ ఎర్రయ్య, వైసీపీ నాయకులు కె.సంతోష్, డి.అప్పారావు, బి.రాము, వై.పరదేశి, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

మంచు దుప్పటి చుట్టేసింది..



మంగళవారం ఉదయం హెడ్ లైట్ల వెలుగులో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు

ఆటోనగర్, జనవరి 9: పారిశ్రామిక ప్రాంతాన్ని మంగళవారం వేకువజామున మంచు దుప్పటి చుట్టేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉదయం ఎనిమిది గంటలైనా మంచు దట్టంగా కురవడంతో వాహనదారులంతా హెడ్ లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. చాలామంది మంచు అందాలతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడిపారు. మార్నింగ్ వాకింగ్ వెళ్లే వారంతా మంకీ క్యాపులు, స్వెట్టర్లు, జర్కిన్లు ధరించారు.



స్టీల్‌ప్లాంట్ బీసీ గేటు వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

ఉక్కు నాన్ జేసీఎం కార్మిక నాయకుల ధర్నా

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 9: స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రైవేటీకరణతో తీరని ఇబ్బందులు తలెత్తుతాయని ఉక్కు నాన్-జేసీఎం కార్మిక సంఘ నాయకులు పేర్కొన్నారు. ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలని, కార్మిక సంక్షేమానికి చర్యలు చేపట్టాలని కోరుతూ బీసీ గేటు వద్ద మంగళవారం నాన్ జేసీఎం కార్మిక సంఘ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జిందాల్ సంస్థ వల్ల స్టీల్‌ప్లాంట్‌కు ఇబ్బందులు తప్పవని, అందువల్ల తక్షణమే జిందాల్‌తో ఎంవోయూ రద్దు చేసుకోవాలని, ఉక్కు ఉద్యోగులకు కొత్త వేతనాలు ఇవ్వాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలో కేంద్ర, రాష్ట్ర ముఖ్యులను కలిసి సమస్యలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.మస్తానప్ప, జి.గణపతిరెడ్డి, వరసాల శ్రీనివాసరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు, డీవీ రమణారెడ్డి, సత్యారావు, సింహాద్రి, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ



దీక్షా శిబిరంలో ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, తదితరులు

కూర్మన్నపాలెం, జనవరి 9: జిందాల్‌తో చేసుకొన్న ఎంవోయూను తక్షణమే రద్దు చేసుకుని స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1,062వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనను ప్రజలు ఛీత్కరిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేయకుండా ప్రజా సంక్షేమ పాలనను అందించేలా పాలకులు కృషి చేయాలన్నారు. నాయకుడు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ ఉక్కు కర్మాగారానికి న్యాయం చేయకపోతే రానున్న ఎన్నికల్లో విశాఖ ప్రజలతో పాటు ఉక్కు కార్మికులు తగిన బుద్ధి చెబుతారన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

పెందుర్తి-రూరల్, జనవరి 9: జాతీయ సేవా పథకంలో భాగంగా గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ మంగళవారం 95వ వార్డు పరిధి లక్ష్మీపురంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. పరిసరాలను శుభ్రం చేసి ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. మలేరియా, డెంగ్యూ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వ్యాధుల నివారణకు రూపొందించిన కరపత్రాన్ని ప్రిన్సిపాల్ కె.మురళీమోహనరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు ఎం.జోబ్‌దాస్, పాఠశాల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, కార్యదర్శి సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

'పశ్చిమ' ఎమ్మెల్యే పి.గణబాబు

మల్కాపురం, జనవరి 9: రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 58వ వార్డు పరిధి కోడిపందేల దిబ్బ ప్రాంతంలో మంగళవారం రాత్రి బాబు నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ పాలన అంతా మోసపూరితమేనని విమర్శించారు. ప్రజలందరూ వైసీపీ ఆగడాలను గుర్తించారని, త్వరలో జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 58వ వార్డు అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

అగనంపూడి: బీసీ వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని 85వ వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర అన్నారు. వార్డు పరిధిలోని పినమడకలో మంగళవారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే బీసీలందరూ లబ్ధి పొందారన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీ వర్గాలు టీడీపీకి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంతకోరు అప్పారావు, జి.నూకరాజు, వి.రాజు, ఎం.కోటి, గురుమూర్తి, తిలక్, గీత, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

భెల్‌లోని సమస్యలపై కమలమ్మకు వినతి

అక్కిరెడ్డిపాలెం, జనవరి 9: భెల్ హెచ్‌పీవీపీలో ఎస్సీ, ఎస్టీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు పీఎం కమలమ్మకు భెల్ హెచ్‌పీవీపీ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు విన్నవించారు. మంగళవారం విశాఖ విచ్చేసిన ఆమెను విమానాశ్రయంలో నాయకులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. కరోనా పేరుతో భెల్ యాజమాన్యం కర్మాగారంలో కార్మికులకు క్యాంటీన్ సబ్సిడీ, ట్రాన్స్‌పోర్టు సబ్సిడీలను ఎత్తివేసిందంటూ పలు సమస్యలను వివరించారు. కమలమ్మను కలిసిన వారిలో నాయకులు కొల్లి దేముడు, ఎం.మురళిరెడ్డి, బి.రాజ్‌కుమార్, డి.సాయిబాబు, తదితరులు ఉన్నారు.

నిరసనల మధ్య చెత్త తరలింపు

వేపగుంట, జనవరి 9: జీవీఎంసీ 94వ వార్డు పరిధిలోని బీసీ కాలనీ, నాలుగురోడ్ల కూడలి పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారాన్ని లారీల్లో తరలించేందుకు యత్నించగా పారిశుధ్య సిబ్బంది అడ్డుకుని నిరసన తెలిపారు. దీంతో జీవీఎంసీ అధికారులు పెందుర్తి పోలీసులుకు సమాచారం అందించడంతో వారు వచ్చి కార్మికులను సముదాయించారు. ఈ క్రమంలో కార్మికులు, అధికారులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసుల సహకారంతో వాహనాల్లో చెత్తను తరలించారు.

షిర్డీసాయి ఆలయ హుండీ ఆదాయం రూ. 10లక్షలు



ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సీతమ్మధార, జనవరి 9: సీతమ్మధారలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలోని మహా గణపతి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి, షిర్డీ సాయి, అయ్యప్ప స్వామి ఆలయాల్లో హుండీలనులెక్కించారు. ఈ ఆలయ సముదాయాల్లో హుండీల ద్వారా గత ఐదు నెలల్లో రూ.10,02,260ల ఆదాయం లభించిన్లు ఆలయ ఈఓ పైలా శేఖర్‌బాబు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్ విజేత బుల్లయ్య కాలేజీ



విజేతగా నిలిచిన మహిళల జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 9: ఏయూ అంతర్ కళాశాలల పురుషుల మహిళల పవర్ లిఫ్టింగ్ టోర్నీలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీ ఓవరాల్ చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకుంది.కాలేజీ మంగళవారం జరిగిన ఈ టోర్నీకి కాలేజీ కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ మధుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. సకల కోటేశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి న ఈ పోటీలకు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరరావు, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ బీఆర్ఎస్.లక్ష్మణ రెడ్డి, గంగా భవానీ తదితరులు పాల్గొన్నారు.

విజేతలు: పురుషుల విభాగంలో ఆర్.దిలీప్‌కుమార్, ఎస్.మోహన్ రాకేష్, జే.లవకుమార్, బి.అనిల్‌కుమార్, ఎం.దుర్గాప్రసాద్, వి.జగదీష్, వి.విశ్వంత్, బాల నవీన్, మహిళల కేటగిరిలో ఈ.ప్రసన్నకుమారి, జి.పూజిత, జి.గీత, ఎస్.హేమ, ఎం.శ్యామల, ఎల్.వసంత, ఎస్.రేణుక కళ్యాణి, ఎన్.కుమందని పట్నాయక్ స్వర్ణ పతకాలు సాధించారు.

'రామమందిరం ప్రారంభోత్సవంలో భాగస్వాములు కావాలి'



కరపత్రాలు అందిస్తున్న బీజేపీ నేత వెంకటరావు

మురళీనగర్, జనవరి 9 ; అయోధ్యలో ఈనెల 22న నిర్వహించనున్న శ్రీరామ మందిరం ప్రారంభోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని 50వవార్డు బీజేపీ అధ్యక్షులు కూన.వెంకటరావు కోరారు. వార్డులోని పట్టాభిరెడ్డి తోట సత్యానగర్‌లో మంగళవారం రామ మందిర పూజ అక్షతలు పంపిణీ చేశారు. అయోధ్యలో దశాబ్దాల నాటి మందిరం పునర్నిర్మాణం విజయవంతం చేస్తూ, ప్రతి ఇంటా దీపాలు వెలిగించడం, రామ భజన, కీర్తనలు చేపట్టాలన్నారు. ఇంటింటికీ కరపత్రాలు, అయోధ్య మందిరం ఫొటోను మహిళలు, కాలేజీ విద్యార్థినులు, గ్రామ పెద్దలతో కలసి అందించారు.

ఏపీయూఎస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా రామలక్ష్మి

అక్కయ్యపాలెం, జనవరి 9: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా అనపర్తి రామలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె పదవీ కాలం రెండేళ్లు ఉంటుంది. రామలక్ష్మి గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలో ని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం బి.లక్ష్మీనరస, సహచర ఉపాధ్యాయులు, సంఘం జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, త్రినాధమూర్తి, నగర ప్రధాన కార్యదర్శి ఎంఎస్‌వీ విశ్వనాథం, రాష్ట్ర బాధ్యులు ఎంపీ శ్రీనివాస్, చిరంజీవి అభినందించారు.



రామలక్ష్మి

నిరంకుశ వైఖరికి మూల్యం చెల్లించక తప్పదు

» అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగంపై జైల్‌భరో » భగ్నం చేసిన పోలీసులు » జేఏసీ నాయకుల అరెస్టు



మహిళా నేతలను ఈడ్చుకు వెళ్తున్న పోలీసులు



ప్రతిఘటిస్తున్న ప్రజా సంఘాల నేత...



పోలీసులతో మహిళల వాగ్వాదం

డాబాగార్డెన్స్, జనవరి 9: వైసీపీ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్మికులపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని, మునిసిపల్ కార్మికులపై నిర్బంధాలను తక్షణం నిలిపివేయాలని అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. డాబాగార్డెన్స్ ఎల్ఐసీ దరి అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్‌కు వరకు జేఏసీ నేతలు, కార్మికులు వివిధ కళారూపాలతో ప్లకార్డులు పట్టుకుని బయలుదేరారు. ర్యాలీగా వెళ్తున్న వీరిని పోలీసులు డాబాగార్డెన్స్ బాటా షోరూం వద్ద అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు వాహనాల్లో పోలీస్ బ్యారెక్స్ వద్దకు తరలించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని జేఏసీ నేతలు జగ్గునాయుడు, మన్మథరావు ఖండించారు. జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మాను ప్రయోగించి తన నిరంకుశ వైఖరిని నిరూపించుకుందన్నారు. నిర్బంధాలు ఆపకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, ఆర్కేఎస్వీ కుమార్, పి.రమణ, మల్లయ్య, దేవా, పి.మణి, ఈశ్వరమ్మ, ప్రభావతి, సంతోష్‌కుమార్, శ్రావణ్‌కుమార్, చంటి, అప్పారావు, కృష్ణారావు, పైడిరాజు, సుబ్బారావు, రాంబాబు, నూకరాజు, అప్పలరాజు, రాజు , పెంటారావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి: జేసీ



రక్తదానం చేస్తున్న జేసీ విశ్వనాథన్

సీతంపేట, జనవరి 9: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఈనెల 19న తేదీన అమరావతిలోని స్మృతివనం ప్రారంభోత్సవం, 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణతదితర క్రతువుల నిర్వహణను పురస్కరించుకొని జనభాగీదారి పేరిట చేపట్టిన చైతన్య ర్యాలీని మంగళవారం జేసీ స్థానిక అంబేడ్కర్ జంక్షన్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడారు. జేసీ, డీఆర్డీఏ పీడీ, డీపీవో ఇతర అధికారులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.మోహన్ కుమార్, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డీపీఓ శ్రీనివాసరావు, డీఈవో చంద్రకళ, యూసీడీ పీడీ పాపునాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, జీవీఎంసీ జేడీ శ్రీనివాసరావు, డీఎల్డీవో పూర్ణిమాదేవి, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'గీతం' ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ



కళ్లద్దాలు అందిస్తున్న గీతం విద్యా సంస్థల చైర్మన్ శ్రీభరత్

అక్కయ్యపాలెం, జనవరి 9 : గ్రేటర్ 45వ వార్డులో టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో 17 మందికి కళ్లద్దాలను మంగళవారం విశాఖ పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి, గీతం విద్యా సంస్థల చైర్మన్ ముతుకుమిల్లి శ్రీభరత్ పంపిణీ చేశారు. గత నెలలో గీతం ఆస్పత్రి ద్వారా ఉచిత వైద్య సేవల్లో భాగంగా కంటి పరీక్షలను స్థానికులు చేశారు. వీరిలో అవసరమైన 17 మందికి కళ్లద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, నాయకులు షేక్ బాబ్జీ, కోట నరేష్, పలిశెట్టి అప్పన్న, అనసూరి మధు, గొలగాని సౌజన్య, కె.అప్పలనరసమ్మ, సూరాడ సత్యవతి, పీలా నరేంద్ర, దుమ్ము రమణ, సుగల లక్ష్మణ, దుంప శేఖర్ పాల్గొన్నారు.

'బిల్కిస్ భానో కేసులో సుప్రీం తీర్పు భేష్'



మాట్లాడుతున్న మహిళా చేతన కార్యదర్శి పద్మ

డాబాగార్డెన్స్, జనవరి 9: బిల్కిస్ బానో అత్యాచార కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నట్లు మహిళా చేతన ప్రధాన కార్యదర్శి కె.పద్మ తెలిపారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2002లో జరిగిన గుజరాత్ మారణకాండంలో బిల్కిస్ భానో సామూహిక అత్యాచారానికి గురై బిడ్డతో సహా ఏడుగురు కుటుంబ సభ్యులను కోల్పోయినట్టు గుర్తుచేశారు. 2008లో ఈ కేసుకు సంబంధించి మహారాష్ట్ర ముంబై సెషన్స్ కోర్టు 11 మందిని నేరస్తులుగా పరిగణించి జీవిత ఖైదు విధించిందని తెలిపారు. నిందితుడు రాదే శ్యామ్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారన్నారు. వాస్తవాలు తెలియజేయకపోవడంతో సుప్రీంకోర్టు తీర్పు మేరకు గుజరాత్ ప్రభుత్వం 2022 ఆగస్టు 15న నిందితులను విడుదల చేసిందని వివరించారు. దీనిపై స్పందించి సోమవారం సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వం ఈ నిందితుల విడుదలను రద్దుచేసి మూడు వారాల్లో తిరిగి వారు జైల్‌కు వెళ్లాలని తీర్పునివ్వడంపై సంతోషం వ్యక్తంచేస్తున్నామన్నారు.హెచ్ఆర్ఎఫ్ అనురాధ, భారత నాస్తిక సమాజం రాంప్రభు, న్యాయవాది ఐ.ఎం.అహ్మమద్, ముస్లిం దింకర్స్ జహాఆరా పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం మండల బీజేపీ అధ్యక్షురాలిగా మళ్ల లక్ష్మి

అక్కయ్యపాలెం, జనవరి 9 : అక్కయ్యపాలెం మండల (42, 43, 44 వార్డులు) బీజేపీ అధ్యక్షురాలిగా రామచంద్రానగర్‌కు చెందిన మళ్ల లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమెకు మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి సురేష్‌బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి

» దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ



బాబు ష్యూరిటీ కరపత్రాలు అందిస్తున్న గండి బాబ్జీ, పార్టీ శ్రేణులు

పూర్ణామార్కెట్, జనవరి 9: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని దక్షిణ నియోజకవర్గ ఆ పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జీ పిలుపునిచ్చారు. మంగళవారం గ్రేటర్ 38వ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ గొడి విజయలక్ష్మి, గోడి నరసింహాచారితో కలసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంతోనే అభివృద్ధి , సంక్షేమం సాధ్యమన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ పథకం వల్ల ప్రయోజనాలతో రూపొందించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

వెంకటేశునికి పొన్నాకల హారతి



భక్తుల చేతుల్లో హారతి పళ్లాలు

మురళీనగర్, జనవరి 9 ; మురళీనగర్ శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చేపడుతున్న శ్రీ గోదాదేవి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పొన్నాకల హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఈఓ బండారు.ప్రసాద్ తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో 24వ రోజు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని భక్తులతో నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో గ్లోబల్ జాబ్ ప్రోగ్రామ్

జ్ఞానాపురం, జనవరి 9: ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ శిక్షణకు టెక్‌బీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో శుక్రవారం గ్లోబల్ జాబ్ ప్రోగ్రాంలో భాగంగా అర్హత పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు 6నుంచి 12 నెలల పాటు శిక్షణ అందించడంతోపాటు ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు 10వేలు స్టైఫండ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తదతరులు పాల్గొన్నారు.

'టచ్‌స్టోన్' ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

మహారాణిపేట, జనవరి 9: టచ్‌స్టోన్ సేవాసంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలుఅందిస్తున్నట్లు సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తి దాస్ తెలిపారు. కేజీహెచ్‌లో రోగులకు వారి కుటుంబ సభ్యులకు ఈ సంస్థ 12ఏళ్లుగా భోజన వసతిని అందిస్తుంది. ఈక్రమంలో శాంతి ఆశ్రమం, రామ్‌నగర్‌లోని సేవాసదన్, కైలాసపురం పోర్టు హైస్కూల్ తదితర పాఠశాలల్లో చదువుతున్న సుమారు700 మందికి సైతం మధ్యాహ్న భోజనసేవలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. విశాఖ పోర్టు అథారిటీ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి అనంతరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

సంతకాల సేకరణ ప్రారంభం

సీతంపేట, జనవరి 9: అమరావతిలో ఈ నెల 19వ తేదీన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల శిల్పం ఆవిష్కరణ సందర్భంగా 25వ వార్డు సీతంపేటలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేడ్కర్ సామాజిక న్యాయ శిల్పం పేరిట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుకు డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి కార్పొరేటర్ గోవింద్ నివాళులర్పించారు. అనంతరం సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ నాయకులు, సచివాలయం సెక్రటరీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపంగా బిర్లా జంక్షన్ సర్వీసు రోడ్డు



రహదారిపై నిలిచిన మురుగునీరు

మాధవధార, జనవరి 9 ; బిర్లా జంక్షన్ హైవేలో గెడ్డ నీరు రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తోంది. వారం రోజులుగా జంక్షన్‌లో దుర్గంధం, మురికి నీటి మధ్యనే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. జీవీఎంసీలో పారిశుధ్య కార్మికుల సమ్మె ప్రభావంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. వార్డు శానిటరీ అధికారి పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో స్థానికులు, హైవేలో ప్రయాణికులు, రోడ్లపై వాణిజ్య దుకాణాల నిర్వాహకులు నరకం చూస్తున్నారు. జోన్-5 ప్రజారోగ్య విభాగం, జెడ్సీ ఇకనైనా శ్రద్ధతీసుకుని మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

యువ శాస్త్రవేత్త అవార్డు గ్రహీతకు అభినందన

సీతంపేట, జనవరి 9: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో భౌగోళిక శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫ్యాకల్టీ డాక్టర్ ఎం.గంగరాజు నేషనల్ ఎన్విరాల్‌మెంటల్ సైన్స్ అకాడమీ ద్వారా 2023- యువ శాస్త్రవేత అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు కేసీ రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్‌కె చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వీహెచ్ శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం అవార్డు పొందిన డాక్టర్‌గంగరాజును అభినందించారు. గంగరాజు విశాఖ జిల్లాలోని గిరిజన, తీరా ప్రాంతాలకు మధ్య వ్యాధుల తీవ్రత వ్యత్యాసం, సుదూరగ్రాహక శాస్త్రం, భౌగోళిక సమాచార వ్యవస్థ అనువర్తనలతో పరిశోధన పత్రం ప్రచురించినందుకు గాను ఈ అవార్డు లభించింది. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సోమేశ్వర రెడ్డి, జె.లక్ష్మణ బాబు పాల్గొన్నారు.

గ్రేటర్ బడ్జెట్ రూ.5,457.23 కోట్లు

... 5వ పేజీ తరువాయి

కావడం విశేషం. భవిష్యత్తులో నగరంలో రోడ్ల విస్తరణ, ఫ్లై ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం, సుందరీకరణ పనులు చేయాల్సి ఉంటుందనే ఉద్దేశంతో ఇంజనీరింగ్ విభాగానికి భారీగా కేటాయింపులు చూపించారు. మొత్తం బడ్జెట్‌లో 25 శాతానికిపైగా అంటే రూ.1,366.36 కోట్లు ఇంజనీరింగ్ విభాగానికే కేటాయించారు. ఇక పలు కొత్తప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉండడంతో రూ.1,054.45 కోట్లు కేటాయింపులు చూపించడం విశేషం. మొత్తం బడ్జెట్‌లో రూ.176.09 కోట్లు సాధారణ పరిపాలన విభాగానికి, వీధి దీపాల నిర్వహణకు రూ.163.65 కోట్లు, టౌన్‌ప్లానింగ్ విభాగానికి రూ.63.41 కోట్లు, పార్కులు, శ్మశానాలు, సమాధుల పరిరక్షణ, అభివృద్ధికి రూ.181.35 కోట్లు, ప్రజారోగ్యానికి రూ.526.11 కోట్లు, నీటి సరఫరా విభాగానికి రూ.359.99 కోట్లు, అమృత్ పథకానికి రూ.504 కోట్లు, ఆర్థిక సంఘం నిధులతో చేసే పనుల కోసం రూ.498.4 కోట్లు, విదేశీ నిధులతో చేపట్టే ప్రాజెక్టులకు రూ.191.05 కోట్లు, యూసీడీ విభాగానికి రూ.25.74 కోట్లు, విద్యా విభాగానికి రూ.5.49 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు బడ్జెట్‌లో పొందుపరిచారు.

ఇక ఆదాయం విషయానికి వస్తే సాధారణ పరిపాలనా విభాగం ద్వారా రూ.1,014.69 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.759.11 కోట్లు, ప్రాజెక్టుల ద్వారా రూ.844.10 కోట్లు, టౌన్‌ప్లానింగ్ ద్వారా రూ.332.94 కోట్లు, యూసీడీ విభాగం ద్వారా రూ.13.5 కోట్లు, విద్యా విభాగం ద్వారా రూ.15 లక్షలు, పార్కులు, శ్మశానాల ద్వారా రూ.20 కోట్లు, నీటి సరఫరా విభాగం కింద రూ.462.15 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ.312 కోట్లు, విదేశీ సంస్థలు, బ్యాంకుల ద్వారా రూ.191.05 కోట్లు, ఆర్థిక సంఘం నుంచి రూ.586.25 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సుల రూపంలో రూ.293.75 కోట్లు మొత్తం రూ.4,949.89 కోట్లు సమకూరుతుందని అంచనా వేశారు. ప్రారంభ నిల్వ రూ.664.33 కోట్లతో కలిపితే మొత్తం జమలు రూ.5,614.22 కోట్లుగా ముసాయిదా బడ్జెట్‌లో పొందుపరిచారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ముగింపు నిల్వ కింద రూ.156.99 కోట్లు చూపించారు. ఇప్పటికే ముసాయిదా బడ్జెట్‌ను స్టాండింగ్ కమిటీ ఆమోదించడంతో కౌన్సిల్ సమావేశంలో ఆమోదించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించాల్సి ఉంటుందని జీవీఎంసీ అధికారులు తెలిపారు.

బడ్జెట్ ముసాయిదాపై విపక్షాలు అభ్యంతరం

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన బడ్జెట్ ముసాయిదాపై విపక్షాలు తీవ్రస్థాయిలో అభ్యంతరం తెలిపాయి. అంకెలగారడీ అంటూ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలాశ్రీనివాసరావు విమర్శించారు. గత బడ్జెట్‌లో ఎస్సీఎస్టీలకు ఎంత ఖర్చు చేశారనేది కూడా చూపించలేదని, వారి నిధులను వారికి ఖర్చుపెట్టే పరిస్థితి లేకపోవడం అన్యాయమన్నారు. ప్రతి కార్పొరేటర్‌కు రూ.ఐదు కోట్లు కేటాయిస్తూ బడ్జెట్‌లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బడ్జెట్‌ను తాము ఆమోదించడం లేదని మేయర్‌కు స్పష్టంచేశారు. టీడీపీ కార్పొరేటర్ రాపర్తి కన్నా మాట్లాడుతూ గత మూడేళ్లలో బడ్జెట్‌లో చూపించిన రూ.777.65 కోట్లకు సంబంధించిన ఖర్చులపై 1,407 అభ్యంతరాలను రాష్ట్ర ఆడిట్ జనరల్‌తోపాటు లోకల్ ఆడిట్ అధికారులు జీవీఎంసీకి పంపించారన్నారు. వీటికి అధికారులు ఎలాంటి సమాధానం ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఆయా శాఖల అధికారుల నుంచి వచ్చిన అభ్యంతరాలను బడ్జెట్‌లో జమ, ఖర్చులతోపాటు ఎందుకు చూపించడం లేదని మేయర్‌ను నిలదీశారు. ఇకపై వాటి వివరాలను కూడా అందుబాటులో ఉంచుతామని అదనపు కమిషనర్ వర్మ వివరణ ఇచ్చారు. జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మేయర్ కూడా తమలాగే కార్పొరేటర్‌గానే గెలిచినప్పటికీ, వారి వార్డులో జరిగినట్టు మిగిలిన వార్డుల్లో ఎందుకు అభివృద్ధి చేయడం లేదని పోడియం ముందుకు వెళ్లి ప్రశ్నించారు. దీనికి మేయర్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత మిగిలిన జనసేన కార్పొరేటర్లు అభ్యంతరం తెలపడంతో సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు స్టాలిన్, బి.గంగారావు మాట్లాడుతూ వాస్తవ ఖర్చులు, ఆదాయాన్ని చూపించకుండా, ఏదో గొప్పగా ఉంటుందని బడ్జెట్‌లో ఊహాత్మక లెక్కలు చూపించారని విమర్శించారు. ముసాయిదాను సవరించాలని డిమాండ్ చేశారు. విపక్షాలు బడ్జెట్ ముసాయిదాను తిరస్కరించాలని డిమాండ్ చేస్తుండగానే మేయర్ గొలగాని హరివెంకటకుమారి జోక్యం చేసుకుని, కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రతి వార్డుకు రూ.ఐదు కోట్లు కేటాయిస్తామని చెప్పి బడ్జెట్ ముసాయిదాను ఆమోదిస్తున్నట్టు ప్రకటించి పోడియం దిగి వెళ్లిపోయారు.

న్యాయవాదుల పోరుబాట

... 5వ పేజీ తరువాయి

బార్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనిపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు బుధవారం ర్యాలీగా తరలి వెళతామని, ప్రజలు, ఉద్యోగులు, వర్తకులు అంతా కలిసి రావాలని న్యాయవాదులు పిలుపునిచ్చారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పలువురు న్యాయవాదులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఈ చట్టంపై వారి అభిప్రాయాలు వెల్లడించారు.

విశాఖ స్టేషన్‌పై వివక్ష

... 5వ పేజీ తరువాయి

పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కరించాలంటూ జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ పూర్వ సభ్యులు గజపతిరావు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ రైళ్లన్నింటినీ రెండు దిశల్లోను విశాఖపట్నం స్టేషన్ మీదుగా నడపాలని కోరారు. లేదంటే, సిబ్బంది మార్పు కోసం నార్త్ సింహాచలంలో పెట్టిన స్టాప్‌ను స్టాపేజీగా మార్చాలని, అక్కడ ప్రయాణికులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.

'నాడు-నేడు'కు గ్రహణం

... 5వ పేజీ తరువాయి

గదులు, వంటశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేశారు. మిగిలినచోట్ల పనులు నిలిపివేశారు. పాఠశాలల అభివృద్ధి కమిటీల ఖాతాల్లో నిధుల ఉన్నంత మేరకు పనులు చేపట్టి.ఆ తరువాత నిలిపివేశారు. అక్కడక్కడా ప్రధానోపాధ్యాయులు అప్పులు చేసి స్లాబ్‌లు వేశారు. ఇంకా మేస్త్రీలకు మజూరీ సొమ్ములు, స్లాబ్ డెక్కింగ్ మెటీరియల్ సరఫరాదారులకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. పేమెంట్ ఇస్తే తప్ప చంద్రంపాలెం పాఠశాలలో డెక్కింగ్ మెటీరియల్ తీసుకువెళ్లబోనని సరఫరాదారుడు ఇటీవల వరకూ మొండికేశారు. ఉపాధ్యాయులు నచ్చజెప్పడంతో పక్షం రోజుల క్రితం డెక్కింగ్ తొలగించారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాలకు 20 అదనపు గదులు మంజూరుకాగా ఎనిమిది గదుల నిర్మాణం పూర్తయ్యింది. మరో 12 గదులకు స్లాబ్‌లు వేశారు. ఆ తరువాత పనులకు నిధులు లేకపోవడంతో మధ్యలో నిలిపివేశారు. ప్రస్తుతం జిల్లాలో పలుచోట్ల పనులు సగంలో నిలిచిపోవడంతో విద్యార్థులు తిరిగేందుకు ఇబ్బందులు వస్తున్నాయని టీచర్లు వాపోతున్నారు. జిల్లాలో ప్రస్తుతం రెండో దశ పనులు పూర్తిచేయాలంటే ఇంకా రూ.36.52 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ ఇప్పటికిప్పుడు సొమ్ములు విడుదలైనా పనులు పూర్తిచేయాలంటే ఆరు నెలలు పడుతుందని చెబుతున్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VANDRASI ADINARARAYANA (Old Name), S/o. Vandrasi Potti Ramayya, resident of 2-92, Ungatla Street, Mettavalasa, Vizianagaram, Change my name from VANDRASI ADINARARAYANA (Old Name) to VANDRASI ADINARAYANA (New name). Henceforth I am being called as VANDRASI ADINARAYANA (New name), S/o. Vandrasi Potti Ramayya for all purposes.
AJV_164640

డాక్యుమెంట్ పోయినది

★ లింగ మురళీ మోహన్, S/o. ఎల్.శేషగిరిరావు (లేటు), బి-3, సత్యసాయి విహార్, నరసింహనగర్, విశాఖపట్నం, అను నేను తేది.03-01-2024న జెరాక్స్ కోసం ఆటోలో వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ (No. 513/2001 SRO, ద్వారకానగర్) పోయినది. ఎవరికైనా దొరికిన యెడల 9246622337 నెంబరుకు తెలియజేయగలరు.
AJV_164641

WANTED

★ సువర్ణభూమి సంస్థలో పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు హౌస్ వైఫ్స్, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. మంచి ఇన్సెంటివ్ + కమీషన్ కలదు. కోటీశ్వరులు అవ్వాలనుకునే వారికి మంచి అవకాశం. సంప్ర: 9666282005
AJV_11498

For Advertisement Contact :
9963231176
9966165093

CHANGE OF NAME

★ I, BOLISETTI SAI SANTOSHI RESHMA (New Name), D/o. BOLISETTI SRINIVASA RAO, previously called BOLISETTI SAI SANTOSH RESHMA (Old Name), Resident of D.No. 10-3-8/7 Flat No.107, Vaisakhi Residency, Opp. Sampath Vinayaka Temple, Kailash Metta, Visakhapatnam, Andhra Pradesh - 530003. Now changed my name from BOLISETTI SAI SANTOSH RESHMA (Old Name) to BOLISETTI SAI SANTOSHI RESHMA (New Name). Today onward use my New Name for all further Transactions.
AJV_164642

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

క్రీడలతో ఆరోగ్యం



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

మహారాణిపేట, జనవరి 9: క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక స్థైర్యం కల్పిస్తాయని దక్షిణ నియోజకవర్గ మత్స్యకార జనసేన నాయకుడు చీకటి రమేశ్ తెలిపారు. మంగళవారం ఫిషింగ్ హర్బర్ వద్ద సాయి యూత్ బాక్సింగ్ క్లబ్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాక్సింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు ఆయన ముఖ్య అతిథిగా అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివ ప్రసాద్ రెడ్డి కందుల నాగరాజు, సాదిక్ సీహెచ్ రామారావు , ఆదినారాయణ, వాసుపల్లి దుర్గారావు రాఘవ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వతేజలో ఫుడ్ ఫెస్టివల్

అక్కయ్యపాలెం, జనవరి 9: తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఐ.భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ఐ.సునీత, ఇన్‌చార్జి కె. ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

అక్కయ్యపాలెం, జనవరి 9 : గ్రేటర్ 26వ వార్డు శంకువానిపాలెంలోని వాగ్దేవి పాఠశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త, సహృదయసాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ పండగల ప్రాధాన్యత వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎంవీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎంఎస్ శైలజ పాల్గొన్నారు.

యువతకు శిక్షణతోపాటు ఉపాధి కల్పన

» ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్‌కుమార్



కార్యక్రమంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, అతిథులు

అక్కయ్యపాలెం, జనవరి 9 : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌ను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరులను సిద్ధం చేసేందుకు ఇప్పటికే స్కిల్ క్యాస్కేడింగ్ ఎకో సిస్టమ్‌ను స్వీకరించినట్టు చెప్పారు. పరిశ్రమ ప్రాంగణాల్లో శిక్షణ ఇవ్వడానికి ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రాం అనే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 30-40 రోజులపాటు వివిధ కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తారన్నారు. జేపీఏపీ (జాబ్‌పెయిర్స్, శిక్షణ) సలహాదారులు గాడి శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం ఏపీ ఎస్ఎస్‌డీసీ, రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యాతో అవగాహన ఒప్పందం కుదిరింది. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కేస్ విశ్వనాథన్, కె.దినేష్‌కుమార్, లక్ష్మి, జేమ్స్ ఎ రాఫెల్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి నాథుడి సేవలకు సేంద్రియ పంటలు

నిత్యాన్నదానానికి కూరగాయల పెంపకం

స్వామి అర్చనకు వీలుగా పూల తోటల సాగు

సింహాచలం, జనవరి 9: వరాహలక్ష్మీనృసింహ స్వామి పూజలకు, నిత్యాన్న ప్రసాద విభాగంలో వంటలకు కావలసిన కూరలను సిబ్బంది సేంద్రియ ఎరువులతో పండిస్తున్నారు. విశాఖ కేంద్ర కారాగారానికి చేరువగా అడివివరం సర్వేనంబరు 275లో సుమారు 15 ఎకరాల విస్తీర్ణం ఉన్న కొండప్రాంతానికి వ్యవసాయ క్షేత్రంగా మార్చారు. దానిలో ఎటువంటి రసాయనిక ఎరువులను వినియోగించకుండా వర్మీ కంపోస్టు, గోమయంతో తయారుచేసిన సేంద్రియ ఎరువులను ఉపయోగించడం ద్వారా నాణ్యతతో కూడిన దిగుబడులను సాధిస్తున్నారు. దేవస్థానం వాటర్‌వర్క్సు డీఈ డీవీఎస్ రామరాజు (హరి) పర్యవేక్షణలో క్షేత్రంలో వ్యవసాయం చేసేందుకు సుమారు పదిమంది కూలీలు



సేంద్రియ పద్ధతిలో సాగవుతున్న ఆనప పాదులు



స్వామివారి పూజలకు గులాబీల తోట

పనిచేస్తున్నారు. దానిలో ప్రస్తుతం మిర్చి, బూడిద గుమ్మడి, ఆనపకాయలు, ముల్లంగి, వంటి కూరగాయలతోపాటు లిల్లీ, గులాబీ, ఆల్మండ్ వంటి పుష్పజాతులను సాగుచేస్తున్నారు. దేవస్థానం రికార్డుల ప్రకారం నవంబరులో 95 కిలోలు, డిసెంబరులో 160కిలోలు, జనవరిలో ఇప్పటి వరకు 47కిలోల మిర్చిని దేవస్థానం అన్నప్రసాద విభాగానికి, ఆలయ పోటుకు పంపారు. ఆనపకాయలు సుమారు 1,250 కిలోలు తరలించారు. తాజాగా దోసపాదులు, దొండపాదులు ములగకాడ, ప్రాథమిక దశలో ఉన్నాయి. ఈ వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఓకకాయలు, నారింజ, మామిడి, మధ్యలో అరటి వంటి వాటిని నాటి సాగుచేస్తున్నారు.

సచివాలయ సిబ్బందికి సంక్రాంతి కానుకలు

- కార్యాలయాలు మూసి హాజరైన ఉద్యోగులు
- ఎన్నికల ప్రచారాన్ని తలపించిన కార్యక్రమం



కానుకలు అందజేస్తున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి, కార్పొరేటర్‌లక్ష్మీప్రియాంక

విశాఖపట్నం, జనవరి 9: వైసీపీ అధినేత జగన్ ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్ల పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందికి సంక్రాంతి పేరుతో విలువైన కానుకలు పంపిణీ చేశారు. వార్డు వలంటీర్లు, ఆర్పీలు, సచివాలయ ఉద్యోగులందరినీ పీఎంపాలెం అవంతి ఫంక్షన్‌హాల్‌కు రప్పించి మంగళవారం ఈ కార్యక్రమం చేపట్టారు. కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక ఆధ్వర్యంలో 5 నుంచి 8 వార్డులకు చెందిన 800 మంది వలంటీర్లు, 350 మంది సచివాలయ కార్యదర్శులు, 25 మంది ఆర్పీలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్పీలకు సమావేశం నిర్వహించారు. వారిని రోజంతా అక్కడే ఉంచడంతో కార్యాలయాలకు తాళాలు పడ్డాయి. వైసీపీ పథకాలు, రానున్న ఎన్నికల్లో ఎలా పనిచేయాలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి దిశా నిర్దేశం చేశారు. కానుకలు అందించిన సంచులపై ముఖ్యమంత్రి జగన్, వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఫొటోలను ప్రచురించారు. వారందరికీ మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు. సెలవు రోజున కాకుండా సచివాలయాలకు తాళాలు వేసి మరీ కార్యక్రమం నిర్వహించడం విమర్శలకు తావిచ్చింది. ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాల్సిన సచివాలయం సిబ్బంది విధులకు డుమ్మాకొట్టి మరీ కానుకల కోసం ఎగబడడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన : ఆర్డీవో



రాజకీయ పక్షాల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో భాస్కర్‌రెడ్డి

భీమునిపట్నం, జనవరి 9: నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఆర్డీవో ఎస్.భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఓటర్ల జాబితా సవరణ, ప్రత్యేక సారాంశ సవరణ-2024పై అఖిలపక్ష నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాలమేరకు భీమిలి నియోజకవర్గ పరిధిలోని మొత్తం 345 పోలింగ్ స్టేషన్లలో ఈనెల 22వ తేదీ వరకూ ఓటర్ల నమోదుకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ అని తెలిపిన ఆర్డీవో నామినేషన్ల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

కాగా, నియోజవర్గంలో 2023 జనవరి 5వతేదీకి మొత్తం ఓటర్లు 3లక్షల 29 వేలు వుండేవారని, ఇపుడు మొత్తం 3,50,579 మంది అయ్యారన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు డీఎస్ రాజు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానంగా, గత నెల 9వతేదీన మాన్యువల్ దరఖాస్తుల నిలిపివేసిన తర్వాత, పదో తేదీ నుంచి ఈనెల 2వ తేదీ వరకూ ఫారం 6 లు 3206, ఫారం 6ఎలు 3, ఫారం 7లు 2474, ఫారం 8లు 3007 ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందాయన్నారు. దీంతో మొత్తం 8690 దరఖాస్తులలో పలు కారణాలతో 330 తిరస్కరించామని, 7068 జాబితాలో చేర్చామని, మరో 1292 పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, వైసీపీ పట్టణ అధ్యక్షులు అల్లిపిల్లి నరసిగరావు, కోలా చంద్రశేఖర్, కదిరి ఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై శ్రద్ధ కనిపించడం లేదు

అధికారుల పనితీరుపై మండల సమావేశంలో

ఎమ్మెల్యే ముత్తంశెట్టి అసంతృప్తి

భీమునిపట్నం, జనవరి 9: మండలంలోని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారుల్లో శ్రద్ధ కనబడడంలేదని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అసంతృప్తి వ్యక్తంచేశారు. మంగళవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దంతులూరి వెంకట శివ సూర్యనారాయణ రాజు (వాసురాజు) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పా ల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ, జగనన్న ఇళ్లు, ఉపాధి పథకం, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర పనులపై ఆయన సమీక్ష చేశారు. గృహ నిర్మాణశాఖ డీఈ విజయలక్ష్మి, ఏఈ హుస్సేన్‌లు మాట్లాడుతూ, మండలంలో మొత్తం 2163 గృహాలు మంజూరుకాగా, వీటిలో 805 నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ స్థాయిల్లో ఉన్నట్టు వివరించారు. వీటిలో మూలకుద్దు, చిప్పాడ, తాళ్లవలసలలో ఇంకా గ్రౌండ్ లెవల్ చేయాల్సిఉందన్నారు. దీ నిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ, మిగిలిన మండలాల్లో పనులు చురుగ్గా సాగుతుండగా, ఇక్కడ పరిస్థితి భిన్నంగా



భీమిలి మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు. లోపం ఎక్కడ ఉందో అర్థం కావడంలేదని అన్నారు. ఏదిఏమైనా ఫిబ్రవరి పదో తేదీలోగా మండలంలో అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయాలయాన్నరు. తర్వాత ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ పనితీరు ఘోరంగా వుందని, విధులలో ఈ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉందన్నారు. మండలంలో తాగునీటి ఎద్దడి తలెత్తితే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ సమావేశానికి మత్స్యశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎందుకురాలేదో ఆరాతీయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సమావేశానికి ఎంపీపీ దంతులూరి వాసురాజు, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీడీవో జానకి, తహసీల్దార్ రమేష్, ఎంఈవో శివరాణి, ఏఎంసీ చైర్మన్ వై.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఆనందపురం: గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండలాభివృద్ధి కార్యాలయ ఆవరణలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో కాలువలు, రోడ్లు, తాగునీరు తదితర సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, వైస్ ఎంపీపీలు పాం ద్రంకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి, నాయకులు బంక సత్యం, మజ్జి వెంకటరావు, పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలి

- జనసేన భీమిలి ఇన్‌చార్జి పంచకర్ల సందీప్



సమీక్ష సమావేశంలో పంచకర్ల సందీప్, ఇతర నాయకులు

సాగర్‌నగర్, జనవరి 9: గ్రామాల్లో జనసేనను బలోపేతం చేయాలని భీమిలి ఇన్‌చార్జి సందీప్ పంచకర్ల అన్నారు. గ్రేటర్ ఐదో వార్డు సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే కార్యచరణపై చర్చించారు. కార్యక్రమంలో దేవరశివ, బీవీ కృష్ణయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలి

మద్దిలపాలెం: సోషల్ మీడియా వేదికగా జనసేన పార్టీ కార్యక్రమాలు, సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆ పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. శివాజీపాలెంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సోషల్ మీడియా సారథుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిస్తోందన్నారు. త్వరలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జులు, వార్డు కన్వీనర్లను నియమిస్తామన్నారు. ఉత్సాహం ఉన్న కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చెత్త వాహనాలను అడ్డుకున్న కార్మికులు



వాహనాలను అడ్డుకుంటున్న పారిశుధ్య కార్మికులు

మధురవాడ, జనవరి 9: గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. వాంబేకాలనీలో తాత్కాలిక సిబ్బందితో చెత్తను తరలించడానికి అధికారులు ప్రయత్నించడంతో కార్మికులు అడ్డుకున్నారు. దఫదఫాలుగా ప్రభుత్వం కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరపినప్పటికీ న్యాయమైన కోర్కెలకు అంగీకరించడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

పరిశోధనలు దేశప్రతిష్టను ఇనుమడింపజేస్తాయి

కొమ్మాది, జనవరి 9: పరిశోధనలు దేశ ప్రతిష్టను ఇనుమడింపజేస్తాయని ఆచార్య సజ్జన్‌శివ అన్నారు. పోతినమల్లయ్యపాలెం బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మిషన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై విస్తృత పరిశోధనలు జరిపామన్నారు.



ఆచార్య సజ్జన్‌శివకు జ్ఞాపిక బహూకరణ

‘అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం అమానుష చర్య’

రామ్‌నగర్, జనవరి 9: న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మెకు దిగిన అంగన్‌వాడీ సిబ్బందిపై జగన్ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అమానుష చర్యని జాతీయ బీసీ సంఘం నాయకుడు, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ ధ్వజమెత్తారు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలకు ఆయన మంగళవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 29 రోజులుగా సమస్యలు పరిష్కరించాలంటూ శాంతియుత సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై జగన్ మొండి వైఖరి విడనాడాలన్నారు. పండగ రోజుల్లో మహిళల ఉసురు పోసుకుంటే తగిన ఫలితం అనుభవిస్తారన్నారు. తక్షణమే వారి డిమాండ్లను పరిష్కరించాలని హితవు పలికారు.



శిబిరం వద్ద మాట్లాడుతున్న వేణుమాధవ్

దీక్షలకు ఐద్వా మద్దతు

తగరపువలస: తాతా జంక్షన్‌లో నిరసన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు మహిళా సంఘం (ఐద్వా) మద్దతు ప్రకటించింది. దీక్షా శిబిరానికి ఐద్వా అధ్యక్షురాలు కె.నాగరాణి విచ్చేసి మాట్లాడారు. కార్యకర్తల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల నాయకులు వెంకటలక్ష్మి, శ్రీదేవి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తల దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి.



అంగన్‌వాడీల మద్దతు ప్రకటిస్తున్న నాగరాణి

అప్పన్నకు తులసి దళార్చన

సింహాచలం, జనవరి 9: వరాహలక్ష్మీనృసింహస్వామికి బుధవారం సహస్ర తులసీదళార్చన జరిపారు. వేకువజామున సుప్రభాతసేవ తరువాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై ఉంచారు. ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు చేసి షోడశోపచారాలు సమర్పించారు. నృసింహ సహస్ర నామావళి పఠిస్తూ పవిత్ర తులసీ దళాలతో అర్చించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చి భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం అదే వేదికపై ఆర్జిత నిత్యకల్యాణోత్సవం జరిపారు.

సేవలకు రూ.4.15 లక్షల విరాళం

దేవస్థానంలో వివిధ సేవలకు విజయవాడకు చెందిన సిగిరెడ్డి గురునాథరావు రూ.4.15 లక్షలు విరాళంగా అందించారు. ఇందులో నిత్యాన్న ప్రసాద పథకానికి రూ.3.15 లక్షలు, గో సంరక్షణ పథకానికి రూ.లక్ష వినియోగించాలని కోరారు. విరాళం చెక్కును మంగళవారం ఏఈఓ పాలూరి నరసింగరావుకు అందజేశారు. ఆలయ ఆచారం ప్రకారం దాత కుటుంబసభ్యులకు అంతరాలయ దర్శనం వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పోర్టు అథారిటీ ఆర్థిక సాయం

ఎండాడ, జనవరి 9: స్థానిక అంబేడ్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎయిమ్స్)లో మౌలిక సదుపాయాల కల్పనకువిశాఖ పోర్టు అథారిటీ రూ.11.75 లక్షలు మంజూరు చేసింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సహాయం అందజేసినట్టు కాలేజీ చైర్మన్ బి.రాజారావు తెలిపారు. ఈ మేరకు ఆయనతో పాటు కార్యదర్శి జంగాలయ్య, జాయింట్ సెక్రటరీ కొప్పల జీవన్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు పోర్టు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

స్వతంత్రనగర్‌లో బోరు ఏర్పాటు

మధురవాడ, జనవరి 9 : జీవీఎంసీ 7వ వార్డు పరిధిలోని స్వతంత్రనగర్ కాలనీలో జీవీఎంసీ నిధులతో బోరుబావి కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ మంజూరైంది. మంగళవారం ఈ నిర్మాణ పనులను టీడీపీ వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, కార్పొరేటర్ మంగమ్మ పర్యవేక్షించారు.

అయోధ్య అక్షతలు పంపిణీ

ఆనందపురం, జనవరి 9: గుడిలోవ విజ్ఞాన విహార పాఠశాల ఆధ్వర్యంలో అయోధ్యలోని శ్రీరాముని పూజా అక్షతలు గుడిలోవ గ్రామంలో మంగళవారం ఇంటింటికి పంపిణీ చేశారు. శ్రీ అభయాంజనేయ దేవాలయ ప్రాంగణం నుంచి పల్లకిలో హనుమాన్ సమేత సీతారామలక్ష్మణ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

భీమునిపట్నం (రూరల్) జనవరి 9: మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు మండల ఉపాధ్యక్షులు బోని బంగారునాయుడు మంగళవారం లాబ్‌ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వీటి ద్వారా అర్థవంతమైన విద్యా బోధనసాధ్యమన్నారు. హెచ్ఎం జి.పైడిరాజు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సర్పంచి లచ్చుబుగత జగదీశ్వరరావు, నాయకులు అప్పనారాయణ, రాములప్పడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

మద్దిలపాలెం, జనవరి 9: చైతన్యనగర్ శ్రీగాయత్రి విద్యానిలయంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదనం ఉట్టిపడే దుస్తులు ధరించిన విద్యార్థులు భోగిమంటలు వేశారు. బాలికలు అందమైన ముగ్గులు వేశారు. డూడూ బసవన్న సన్నాయి మేళాలు, రేగు పళ్లతో సందడి చేశారు. డైరెక్టర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు సంప్రదాయాలపై అవగాహన కల్పించడానికి సంక్రాంతి సంబరాలు నిర్వహించాని చెప్పారు.

సినిమా గైడ్

- **డెవిల్ :** జగదాంబ, వెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీకన్య, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), తాతా (తగరపువలస)
- **బబుల్ గమ్ :** శరత్, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **సలార్ :** మెలోడి, సంగం, శారద, శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), లిఖిత(శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **పిండం :** మోహిని (గాజువాక)
- **ఆక్వామెన్ :** సుకన్య(గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **హాయ్ నాన్న :** మౌర్య (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), గణేష్ (తగరపువలస),

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 20, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 56, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 52, బీరకాయలు 54, ఆనపకాయలు 20, కాలీఫ్లవర్ 20, క్యాబేజి 16, క్యారెట్ 36, దొండకాయలు 30, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 76, అల్లం (పాతది) 110, బరబాటి 48, ముల్లంగి 22, నిమ్మకాయలు (కిలో) 60, గోరుచిక్కుడు 42, దోసకాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 230, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 36, ఆగాకర 84, పొటల్స్ 60, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 15, చేమదుంపలు 56, చిలగడదుంపలు 28, కంద 56, దేముడుచిక్కుడు 38, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 26, మామిడి అల్లం 60, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	65
ఫారం ధర	--	85
విత్ స్కిన్	--	140
స్కిన్‌లెస్	--	150

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

పథకాల అమలుపై కేంద్ర బృందం పరిశీలన



గ్రామసభలో మాట్లాడుతున్న రోగిస్ సోది

భీమునిపట్నం (రూరల్) జనవరి 9: కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు రోగిస్ సోది, దల్‌బీర్‌సింగ్, ఆర్.తారకప్రసాద్, హెన్రీరాజ్‌లు మంగళవారం మండలంలోని దాకమర్రి, బోడమిట్టపాలెంలో పర్యటించారు. కేంద్ర పథకాల అమలును పరిశీలించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజనపై గ్రామస్థులను ప్రశ్నించారు. ఇంటింటికీ తాగునీరు అందించే జలజీవన్ మిషన్ పథకంలో ఎంతమంది ప్రయోజనం పొందుతున్నారో గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. దాకమర్రిలో నిర్వహించిన సమావేశంలో 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎంపీడీఓ డా.కె.జానకి, బీజేపీ నేత కంటుభుక్త రామానాయుడు, సూర్యనారాయణరాజు, సర్పంచులు సి.పైడప్పడు, అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి ఆలయంలో దీపోత్సవం

కొమ్మాది, జనవరి 9: స్థానిక అష్టలక్ష్మి దేవాలయంలో మంగళవారం దీపోత్సవ పాశురం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవంలో భాగంగా గోదాదేవి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు జరిపారు. ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారాయణ, రమాదేవి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.



దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కైలాసగిరి కూడలిలో వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు

విశాలాక్షినగర్, జనవరి 9: జీవీఎంసీ తొమ్మిదో వార్డు పరిధిలోని కైలాసగిరి కూడలి ఆధునికీకరణలో భాగంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులు కూడలిలో వాటర్ ఫౌంటైన్ పనులు పూర్తి చేసి మంగళవారం ట్రైల్‌రన్‌గా సక్రమంగా పనిచేస్తోందో లేదో పరిశీలించారు. అయితే, కూడలి అంతా నీరు చిమ్మేస్తుతుండటంతో పైపు లైన్లను మార్చాలని నిర్ణయించారు. జీవీఎంసీ తాగునీటి పైప్‌లైన్‌కు అనుసంధానం చేసి సరి చేస్తామని సిబ్బంది వివరించారు. వాటర్ పౌంటైన్ చుట్టు లైటింగ్ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామన్నారు.



సిద్ధమైన వాటర్ ఫౌంటైన్

వైసీపీ కార్యాలయంలో వేడుకలు

ఎండాడ, జనవరి 9: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గతంలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఎండాడలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు, పలు విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు విశేష స్పందన



వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

భీమునిపట్నం, జనవరి 9: అంతర్జాతీయ 49వ హిందీ దివస్ పురస్కరించుకుని మంగళవారం ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు స్పందన లభించింది. ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలకు విచ్చేసిన అభ్యర్థులకు బీచ్‌రోడ్‌లోని జీఎస్ఆర్ భవన్‌లో, ఇక్కడి పాఠశాలలు, కళాశాలల్లో పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కేఎస్ఆర్ కృష్ణారావు విడుదల చేసిన ప్రకటనలో సుమారు 300 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆ సంస్థ గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతలకు బుధవారం బహుమతులు అందజేస్తారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు

మద్దిలపాలెం, జనవరి 9: విద్యార్థి దశలోనే చెడు వ్యసనాలవైపు ఆకర్షితులవుతారని, వాటికి దూరంగా ఉంటే భవిష్యత్తు బాగుంటుందని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన యాంటీ డ్రగ్స్-యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. బాలికల పట్ల సోదరి భావం అలవరచుకోవాలన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే జీవితం నాశనం చేసుకోవడమే కాకుండా జైలుకు వెళ్తారని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడినా జైలు జీవితమేనని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, ఎన్‌సీసీ అధికారి బి.సన్యాసిరావు, అధ్యాపకులు నాయుడు, అప్పలరాజు, వేదవ్యాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపీ ఎంవీవీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీ ఎంవీవీ

ఆరిలోవ, జనవరి 9: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని వైసీపీ తూర్పు సమన్వయకర్త, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ హామీ ఇచ్చారు. జీవీఎంసీ పదోవార్డు బీఎన్‌రావ్ నగర్, ఎస్ఐజీ నగర్‌లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలలో తనను గెలిపించాలన్నారు. పతివాడ కనకరాజు,బొండా శ్రీనివాస్, చొక్కర శేఖర్ పాల్గొన్నారు.